# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 30, మార్చి 2024 | 16 పేజీలు




## గ్రూప్-1 జాబ్స్ ఇప్పిస్తానని కోట్లు వసూలు

-ముఠాలోని ఓ సభ్యుడు అరెస్టు



ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:
తెలుగు రాష్ట్రాల్లో గ్రూప్-1 జాబ్ ఇప్పిస్తామని అమాయక ప్రజలను మోసం చేస్తూ

2లో...



**రంజాన్ వేళలు**

ఇఫ్తార్
సా॥ 06 : 38

సహర్
ఉ॥ 04 : 54

## ఓరుగల్లులో కారు ఖాళీ



### బీఆర్ఎస్‌ను వీడనున్న బడానేతలు

### జంపుజిలానీతో రసవత్తరంగా మారిన రాజకీయాలు

- కారు దిగిన కడియం శ్రీహరి, కావ్య
- మళ్లీ గులాబీ గూటికి తాటికొండ...?
- కాంగ్రెస్ ఎంపి అభ్యర్థిత్వంపై ఎటు తేల్చని అధిష్టానం



-బిఆర్ఎస్ నుండి బరిలో తాటికొండ, బాబుమోహన్, బాల్కసుమన్...?
-చిత్ర విచిత్రంగా తెలంగాణ రాజకీయాలు

ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ /వరంగల్

పార్లమెంట్ ఎన్నికల వేళ తెలంగాణ రాష్ట్ర రాజకీయాలు రోజుకో మలుపు తిరుగుతున్నాయి. ఆ గట్టు నుండి ఈ గట్టుకు... ఈ గట్టు నుండి ఆ గట్టుకు... జంప్ జిలానీల పార్టీ పిరాయింపులతో తెలంగాణ రాష్ట్రంలో రాజకీయం రసవత్తరంగా మారింది. కారు పార్టీ నుండి బడా నేతలు ఒక్కొక్కరుగా పార్టీ మారుతుండటం బిఆర్ఎస్ పార్టీకి బీటలు బారుతున్నాయి. బిఆర్ఎస్ పార్టీలో పార్టీ పదవులు, రాజబోగాలు అనుభవించి కేసిఆర్ వెంట నడిచిన మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు బిఆర్ఎస్‌కు బిగ్‌షాక్‌ల మీద షాక్‌లు ఇస్తుండటంతో తెలంగాణ రాష్ట్రంలో గులాభి పార్టీకి కోలుకోని దెబ్బ తగులుతుంది. ఇటీవలనే చాలామంది. బిఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పి కాంగ్రెస్ తీర్థం పుచుకొని ఎంపి టిక్కెట్లను సాధించిన విషయం విదితమే. కాగా తాజాగా కేశవరావు, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, కడియం కావ్యతో పా టు మరి కొందరు గులాభి పార్టీకి రాజీ నామా చేసి కాంగ్రెస్ అదిష్టానంతో చర్చలు జరిపి హస్తం పార్టీలోకి చేరబోతున్నారు. ఇటీవలనే వరంగల్ ఎంపి బిఆర్ఎస్ అభ్యర్థిగా కడియం కావ్యను ప్రకటించిన కొద్ది రోజుల్లోనే తాను ఎంపి భరిలో నుండి తప్పుకుంటున్నానని కడియం కావ్య గురువారం గులాభి నేత కేసిఆర్‌కు లేఖ రావడం వెనువెంటనే హస్తం నేతలతో చర్చలు జరపడం, ఓరుగల్లు కారు పార్టీలో కలకలం రేపుతుంది. కాగా ఇటీవలనే బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా...

16 పేజీలో

16 పేజీలో

## పర్యావరణానికి పీడ ప్లాస్టిక్

2 లో..




- ఎక్కడ చూసినా పేరుకుపోతున్న వ్యర్థాలు
- నిషేధం ఉన్నా అమలులో అధికారుల వైఫల్యం

ప్రభాతవార్త-పరకాల:

పరకాల పట్టణ ప్రజలకు ప్లాస్టిక్ వాడకంతో కలిగే నష్టాలపై అవగాహన కల్పించడంలో అధికారులు విఫలమయ్యారు. ప్లాస్టిక్ వ్యర్థాలు పర్యావరణానికి పెనుభూతంగా మారాయి. కూరగాయల నుంచి వేడివేడి సాంబారు వరకూ క్యారీ బ్యాగ్‌లలోనే తీసుకొని వెళ్తున్నారు. పనితీరిన తరువాత వాటిని కాలువలలోనో, చెత్తకుండీల్లోనే పడేస్తున్నారు. దీనితో పర్యావరణం చీదరగా మారుతోంది. దాంతో పాటు ఆవులు, గెదేలు, మేకలు వంటి జీవాలు వాటిని తిని రోగాల పాలవుతున్నాయని పశుపోషకులు ఆందోళన వ్యక్తం చేస్తు న్నారు. క్యారీ బ్యాగ్‌లు మట్టిలో కరిగిపోవడానికి వేల సంవత్సరాలు పడు తుందని, భూసారం తగ్గిపోతుందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ప్లాస్టిక్ వాడకంపై ప్రభుత్వాలు ఎప్పడో నిషేదం విధించినా అమలు చేయాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించటంపై పర్యావరణ ప్రియులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్లాస్టిక్ ఉత్పత్తుల విక్రయాలపై చర్యలు తీసుకోవాలని

## గంజాయి అడ్డాగా జనగామ..!



- నిఘా వర్గాలకు సవాలుగా మారిన సరఫరా
- మత్తులో బానిసలు అవుతున్న యువత
- పోలీసుల కళ్ళుగప్పి యథేచ్ఛగా వ్యాపారం
- -నామమాత్రపు తనిఖీల్లో పోలీసులు
- -ఆగమవుతున్న యువత

జనగామ, ప్రభాతవార్త :

జిల్లాలో గంజాయి ఘాటు గుప్పుమంటోంది. జిల్లా కేంద్రంలోని పలుప్రాంతాలను అడ్డాగా చేసుకున్న నిందితులు గుట్టుచప్పుడు కాకుండా ఈ దందా నడుపుతున్నట్లు తెలుస్తోంది. సులభంగా డబ్బు సంపాదించాలనే దురుద్దేశంతో అమాయకులను మచ్చిక చేసుకుని అమ్మకాలు సాగిస్తున్నట్లు సమాచారం. ఈమత్తుకు అలవాటుపడిన యువత తమ జీవితాలను ఆగం చేసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం మత్త పదార్థాలైన గుట్కా, జర్దా, పొగాకు ఉత్పత్తులపై నిషేధం విధించింది. వీటిని విక్రయిస్తున్న వారిపట్ల కఠినంగా వ్యవహరించాలని ఆదేశాలు జారీచేసింది. దీంతో సంబంధిత అధికార యంత్రాంగం పొగాకు ఉత్పత్తులపై కొరడా ఝులిపిస్తోంది. ఎక్కడ పొగాకు ఉత్పత్తులు కనిపించినా దాడులు నిర్వహించి కేసులు నమోదు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కొంతమంది అక్రమార్కులు గంజాయి అమ్మకాలను ప్రోత్సహిస్తున్నట్టు సమాచా

## హైవేపై దారుణం

- -మోటార్ బైకును ఢీ కొట్టి వేగంగా వెళ్ళిన వాహనం
- -హద్దు అదుపు లేకుండా వేగంగా వెళ్తున్న ఇసుక లారీలు
- -తాడ్వాయి సమీపంలో ఘోరమైన రోడ్డు ప్రమాదం
- -ఇద్దరు యువకుల ప్రాణం తీసిన గుర్తు తెలియని వాహనం

మేడారం, ప్రభాతవార్త :

హైవే రోడ్డుపై ప్రమాదాలు దారుణంగా జరుగుతున్నాయి. మండల కేంద్రం దాటిన తరువాత హరిత హోటల్ నుంచి పెద్ద మోరీ వరకు రోడ్డు ఇరుకుగా మారింది. రోడ్డు పక్కన పెద్ద పెద్ద కందకాలు ఉంటున్నాయి. ప్రయా ణికులు



8 పేజీలో

# గ్రూప్-I జాబ్స్ ఇప్పిస్తామని కోట్లు వసూలు

మొదటి పేజీ తరువాయి :

అధిక మొత్తంలో డబ్బు వసూలు చేసిన ముఠాలోని ఓ సభ్యుడిని హనుమకొండ సుబేదారి పోలీసులు అరెస్టు చేశారు. విచారణలో ఈ ముఠాలోని సభ్యులను గుర్తించటంతో పాటు ఎవరెవరి నుంచి ఎంత డబ్బును నిందితులు వసూలు చేశారు అనేది తెలుసుకున్నారు. అరెస్టు అయిన నిందితుడి ఇంట్లో రూ.25లక్షలు విలువ చేసే బంగారం, నగలు, భూముల డాక్యుమెంట్లు, నగదును స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం మధ్యాహ్నం సుబేదారి పోలీస్టేషన్‌లో హనుమకొండ ఏసీపీ కొత్త దేవేందర్‌రెడ్డి మీడియా సమావేశంలో తెలుగు రాష్ట్రాల్లో మోసాలకు పాల్పడిన చీటింగ్ ముఠా దందాను వెల్లడించారు. వరంగల్ పిన్నవారి వీధికి చెందిన కొత్త వీరేశం ప్రస్తుతం సికింద్రాబాద్‌లోని వెస్ట్ మారేడుపల్లిలో గల అశ్వినికాలనిలో ఉంటున్నాడు. ప్రభుత్వ ఉన్నతాధికారులు వద్ద పైరవీలు చేస్తున్న ఆయన తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలని నిర్ణయించుకున్నాడు. తన ఒక్కడి వల్ల అనుకున్నది సాధ్యం కాదని తన కొడుకు గోపినాథ్, మిత్రుడైన గూడూరు పవన్‌కుమార్, పవన్‌కుమార్ భార్య గూడూరు వెంటపద్మజతో కలిసి ఒక ముఠాగా ఏర్పడ్డాడు. వీరికి తెలిసిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కొందరు రాజకీయ ప్రముఖులు, పోలీస్ అధికారులతో తమకు పరిచయం ఉన్నట్లు ప్రజలకు చెప్పుకున్నారు. ముఠాలోని సభ్యుల్లో ఒకరైన గూడూరు పవన్‌కుమార్ మామ బొమ్మన రఘునందన్‌రావు ప్రతిమ హాస్పిటల్‌లో డాక్టర్‌గా పనిచేస్తున్నాడు. పవన్‌కుమార్ డాక్టర్ బోయినపల్లి రవీందర్‌రావును వీరేశంకు పరిచయం చేశాడు బోయినపల్లి రవీందర్‌రావుకు ప్రతిమ మెడికల్ కళాశాల యజమాని శ్రీనివాసరావుతో బంధుత్వం సాన్నిహిత్యం ఉంది.ఇ శ్రీనివాసరావు గత ప్రభుత్వంలో పోలీస్ అధికారులకు అత్యంత సన్నిహితుడని, అతనితో ఏమైనా పనులు చేయించుకోవచ్చని రవీందర్‌రావును పరిచయం చేశాడు.

-రూ.4.50 కోట్ల వసూళ్లు....

ప్రభుత్వ శాఖలో మాకు తెలిసిన ఉన్నతాధికారులు ఉన్నారని ముఠా సభ్యులు ప్రచారం చేసుకున్నారు. దీంతో ఎవరినైనా నమ్మించి మోసం చేసి డబ్బులను సంపాదించవచ్చని అనుకున్నారు. చాలా డబ్బు ఉన్న వారిని పరిచయం చేసుకొని మోసం చేయాలనే ఉద్దేశంతో వాళ్లకు ప్రభుత్వ శాఖల్లో ఏదైనా ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి నమ్మించారు. పవన్‌కుమార్‌కు బందువైన ఈటుకూరు శ్రీనివాసరావు అడ్వకేట్ లీగల్‌గా తమకు సహకరిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాజకీయ పార్టీతో మంచి సంబంధాలు కలిగిన



బుచ్చిబాబు, బుచ్చయ్య ఉద్యోగాలు ఇప్పించడంలో సహకరిస్తున్నారని తెలిపారు. ఇలా కొందరి వద్ద రూ.4.50 కోట్ల డబ్బు వసూలు చేశారు. ఇవాళ హనుమకొండ ఆదాలత్ జంక్షన్ వద్ద అనుమానస్పదంగా కనిపించిన కొత్త వీరేశంను అదుపులోకి తీసుకున్న సుబేదారి పోలీసులు విచారణ జరపగా ముఠా వ్యవహారం వెలుగులోకి వచ్చింది. నిందితుడు వీరేశం ఇంట్లో పోలీసులు రూ.25 లక్షల నగలు, డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ ముఠా పోలీస్ శాఖలో అదనపు ఎస్పీగా పనిచేసి చనిపోయిన భాస్కరరావు భార్యశ్రీదేవి నుంచి కొడుకుకు ఏపీపీఎస్సీ ద్వారా గ్రూప్-1 ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి రూ.2.50 కోట్ల డబ్బు తీసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు.

-పరారీలో 8 మంది...

ఇలా పలువురు వద్ద రూ.కోట్ల డబ్బు వసూలు చేసిన ముఠాలోని వీరేశంను అరెస్టు చేయగా ఎనిమిది మంది పరార్‌లో ఉన్నట్లు ఏసీపీ దేవేందర్‌రెడ్డి చెప్పారు. ఈ ఎనిమిది మందిలో పవన్‌కుమార్, పద్మజ, కొత్త గోపినాథ్, ఈటూర్కు శ్రీనివాసరావు, బుచ్చిబాబు, బోయినపల్లి రవీంద్రావు, కొత్త అరుంధతి, కొత్త పూజిత, ఉన్నట్లు ఆయన ప్రకటించారు. ముఠాలోని గూడూరు పవన్‌కుమార్, పద్మజ హైదరాబాద్ నాగోల్‌లోని రాక్‌టౌన్ కాలనీ, కొత్త గోపినాథ్ వరంగల్ పిన్నవారి వీధి, ఈటుకూరు శ్రీనివాసరావు ఖమ్మం, బుచ్చిబాబు ప్రకాశం జిల్లా తాళ్లూరు మండలం, బోయినపల్లి రవీంద్రావు వరంగల్ జిల్లా నర్సంపేట, కొత్త అరుంధతి, పూజిత వరంగల్ పిన్నవారి వీధికి చెందినవారని ఏసీపీ తెలిపారు. ఈవీడియో సమావేశంలో పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్‌కు అంతరాయం

*హాలియా, ప్రభాతవార్త, మార్చి 29:*

హాలియా సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్‌కు అంతరాయం ఏర్పడనున్నట్లు హాలియా విద్యుత్ ఏఈ బాలునాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. హాలియా సబ్‌స్టేషన్ నుండి వచ్చే 11 కేవీ లైన్‌కు తగులుతున్న చెట్ల కొమ్మలను తొలగించుటకు ఎల్‌సీ తీసుకోనున్నట్లు దీనివల్ల అనుముల, ఈశ్వర్‌నగర్, ఇబ్రహీంపేట, పాలెం, రామడుగు ఫీడర్ పరిధిలోని అన్ని గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలిపారు. గృహ, వాణిజ్య, పరిశ్రమలు,రైతు వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

## ఉపాధి పనుల్లో కనీస సౌకర్యాలు కల్పించాలి

*సంస్థాన్‌నారాయణపురం, మార్చి 29 ప్రభాతవార్త*

ఉపాధి హామీ పథకంలో పనిచేసే ప్రాంతాల్లో కూలీలకు కనీస సౌకర్యాలు, మౌళిక వసతులు కల్పించాలని బిఆర్ఎస్ గ్రామశాఖ అధయ క్షులు తెలంగాణ భిక్షం శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వేసవిలో విస్తృతంగా సాగుతున్న పనుల వద్ద కనీస సౌకర్యాలు లేక కూలీలు ఇబ్బందులు పడుతున్నారని, నీరు, నీడ సదుపాయాలతో పాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందించాలన్నారు.

## టీడీపీ ప్రజల కోసం పుట్టిన పార్టీ
## : మువ్వా అరుణ్‌కుమార్

*హాలియా, ప్రభాతవార్త, మార్చి 29:*

తెలుగుదేశం పార్టీ ప్రజల కోసం పుట్టిన పార్టీ అని నాగార్జునసాగర్ నియోజక వర్గ ఇన్‌ఛార్జ్ మువ్వా అరుణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం తెలుగు దేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అనుముల మండలం కొత్తపల్లి గ్రామంలో టీడీపీ జెండాను ఆవిష్కరించి కార్యకర్తలకు, ప్రజలకు శుభాకాంక్షలను తెలియజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో వచ్చే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం కాయమని, మరో ఐదేళ్లలో తెలంగాణలో కూడా టీడీపీ అధికారం చేపడుతుందని ఎవరూ అధైర్యపడవద్దని కార్యకర్తకు ధైర్యాన్ని నింపారు. వెంకన్న, కుమురుకోటి వెంకన్న, దాసరి సైదులు, కూరాకుల శ్రీనివాస్, నర్రా పాపయ్య, కర్ణె రమణారెడ్డి, గర్నెకుంటా బిక్షం, రావిళ్ల భాస్కర్, ఎల్లయ్య, ఏసు, కనకరాజు శ్రీనివాస్, బొడ్డు కిరణ్, వేముల రామస్వామి, ముజ్జా రవి తదితరులు పాల్గొన్నారు.

## బిజెవైఎం మండల కమిటీ ఎన్నిక

**బీబీనగర్, మార్చి 29 ప్రభాతవార్త** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి



అభ్యర్థి గెలుపు కోసం యువమోర్చా కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని బిజెపి మండల అధ్యక్షులు ఇంజమూరి ప్రభాకర్, యువమోర్చా మండల అధ్యక్షులు కసగోని వంశీగౌడ్‌లు అన్నారు. శుక్రవారం యువమోర్చా మండల కమిటీని ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా పంజాల వంశీగౌడ్, పొడిశెట్టి సాయితేజ, కోతి ప్రదీప్‌గౌడ్, తిరిమని రామకృష్ణగౌడ్, పొట్ట శివ, బానోతు రమేష్, ప్రధాన కార్యదర్శులుగా జల్లి సాయిదత్త, దాసమోని శ్రీకాంత్; కోశాధికారిగా నెదురు కొండల్‌రెడ్డి, ఉప కోశాధికారిగా ఏర్పుల హనుమంత్ యాదవ్, కార్యదర్శులుగా గాదె గణేష్‌రెడ్డి, పోగాకు ఐలేష్, మేకల నవీన్ యాదవ్, కసగోని అవినాష్‌గౌడ్, కార్యవర్గ సభ్యులుగా ఆవుల బాబురావు, దబ్బేటి సుకుమార్, రాసాల మహేష్, బొర్రెడ్డి సంతోష్‌రెడ్డిలను ఎంపిక చేస్తూ నియామక పత్రాలను అందజేశారు.

## స్నేహితురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

*హాలియా, ప్రభాతవార్త, మార్చి 29:*

అనుముల మండలం అనుముల గ్రామానికి చెందిన దేవులపల్లి రజిని ఇటీవల మృతి చెందడంతో తనతో పాటు చ దువుకున్న 2003-04 సంవత్సర 10వ తరగతి బ్యాచ్ స్నేహితులు కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈసందర్భంగా స్నేహితులందరూ కలిసి 50వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, పి.సైదులు, టి.సైదులు, సతీష్, భాస్కర్‌రెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణానికి పీడ...ప్లాస్టిక్

మొదటి పేజీ తరువాయి :

పరకాల పట్టణ ప్రజలకు ప్లాస్టిక్ వాడకంతో కలిగే నష్టాలపై అవగాహన కల్పించడంలో అధికారులు విఫలమయ్యారు.ప్లాస్టిక్ వ్యర్థాలు పర్యావరణానికి పెనుభూతంగా మారాయి.కూరగాయల నుంచి వేడివేడి సాంబారు వరకూ క్యారీ బ్యాగ్‌లలోనే తీసుకొని వెళ్తున్నారు.పనితీరిన తరువాత వాటిని కాలువలలోనో,చెత్తకుండీల్లోనే పడేస్తున్నారు.దీనితో పర్యావరణం చీదరగా మారుతోంది.దాంతో పాటు ఆవులు, గెదెలు, మేకలు వంటి జీవాలు వాటిని తిని రోగాల పాలవుతున్నాయని పశుపోషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. క్యారీ బ్యాగ్‌లు మట్టిలో కరిగిపోవడానికి వేల సంవత్సరాలు పడుతుందని, భూసారం తగ్గిపోతుందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు.ప్లాస్టిక్ వాడకంపై ప్రభుత్వాలు ఎప్పుడో నిషేదం విధించినా అమలు చేయాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించటంపై పర్యావరణ ప్రియులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్లాస్టిక్ ఉత్పత్తుల విక్రయాలపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.అలాగే ప్రజలు కూడా వీలైనంత వరకూ ప్లాస్టిక్‌కు బదులు గుడ్డ, నార ఉత్పత్తులను వాడితే మేలని సూచిస్తున్నారు.

## ఎర్రగట్టు వెంకన్న స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే

*హసన్ పర్తి ప్రభాతవార్త:*



ఐదు రోజులపాటు ఎంతో ఘనంగా నిర్వహించబడుతున్న శ్రీ ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్.నాగరాజు శుక్రవారం పాల్గొని పూజలు నిర్వహించారు. శుక్రవారం ఉదయం జాతర ప్రాంగణంలో భక్తుల సౌకర్యాలను పరిశీలించిన అనంతరం ఆలయ ఈవో కిషన్ రావు, పూజారుల పార్థసారధి, శ్రీనివాస చార్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు ఆరెల్లి వెంకటస్వామి, వేల్పుల సదానందం, పెద్దమ్మ సురేష్, సాయి చరణ్ పటేల్, కనుపర్తి రాజు తదితరులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి, పూర్ణకుంభంతో గర్భగుడిలోనికి తీసుకెళ్లారు. అర్చకులు వేదమంత్రాలతో స్వామివారికి అభిషేకాలు నిర్వహించి ఎమ్మెల్యే నాగరాజును ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి ఎంతో నిష్టత కలిగిన దేవుడిగా కొనియాడ పడుతున్నాడని తెలిపారు. ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతోనే నేను ఎమ్మెల్యేగా విజయం సాధించానని, ఎర్రగట్టు గుట్ట ఆలయంలో ప్రాంగణంలో భక్తులకు అవసరమైన అభివృద్ధి పనులను చేపట్టి స్వామివారి రుణం తీర్చుకుంటానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు పోరెడ్డి మహేందర్ రెడ్డి, తంగళ్ళపల్లి తిరుపతి, గడ్డం శివరాం, పెద్దమ్మ నరసింహారాములు, మేకల ఆనంద్, పోతరాజు ప్రభాకర్, జన్ను రవీందర్, సారంగపాణి, వీసం సురేందర్ రెడ్డి, కనుపర్తి కిరణ్, శశి, గొర్రె కిరణ్, నిమ్మని శేఖర్ రావు తదితరులు ఉన్నారు.

## ఆరె కులస్తులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

*ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:*

ఆరె కులస్తులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి వెయ్యి కోట్లు కేటాయించి ఆరెలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండ మురళీధర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందించినట్లు ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర ఉద్యమ కమిటీ చైర్మన్ సోమిడి అంజన్‌రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శుక్రవారం ఆరె సంఘం, జిల్లా నాయకులు వరంగల్ ఓ సిటీలోని మంత్రి కొండా సురేఖ, క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ అంశాలపై స్పందించిన కొండా దంపతులు ఆరె కులస్తుల సమస్యలను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.



## కేసముద్రంలో ఘనంగా గుడ్‌ఫ్రైడే

**కేసముద్రం, మార్చి 29, ప్రభాతవార్త**

కేసముద్రం మండలంలో శుక్రవారం క్రైస్తవ సోదరులు గుడ్‌ఫ్రైడే వేడుకను ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా పట్టణంలోని ఎన్టీఆర్ నగర్‌లో అగాపే ఫుల్‌గాస్పల్ చర్చిలో పాస్టర్ పిల్లి కుమారస్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. భకు_్తలు యేసు ధ్యానం చేసారు. యేసుక్రీస్తు మానవాళిపై చూపించిన ప్రేమను త్యాగాన్ని గ్రహించి ప్రతి ఒక్కరు తమ సాటివారి పట్ల ఆ విధంగా ఉండాలన్నారు. ఈ ప్రత్యేక ప్రార్థనల కార్యక్రమంలో రాములు, సరిత, సతీష్, సంతోష్, అంజయ్య, వెంకటేశ్వర్లు, వేణు తదితరులు పాల్గొన్నారు.






## దేవేందర్ కుటుంబానికి బాల్య మిత్రుల పరామర్శ

**ఐనవోలు(వర్ధన్నపేట)ప్రభాతవార్త**

వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామంలో బిర్రు ఉప్పలయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన విషయం పాఠకులకు విధితమే. సమాచారం తెలుసుకున్న ఉప్పలయ్య కుమారుడు ప్రొఫెసర్ డాక్టర్ బిర్రు దేవేందర్ బాల్య మిత్రులు సేవానిధి మిత్ర బృందం(1988,89 టెన్త్ బ్యాచ్)సభ్యులు శుక్రవారం బాధిత కుటుంబాన్ని పమార్శించి మృతుడి చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. అంతేకాకుండా దేవేందర్‌తో పాటు వారి కుటుంబ సభ్యులు నందనం సొసైటీ డైరెక్టర్ బిర్రు పద్మకుమారస్వామి, డాక్టర్ రామన్న, బాబులను ఓదార్చి సానుభూతి తెలిపారు. అనంతరం సేవానిధి ద్వారా రూ.5,116ల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ పరామర్శలో సేవానిధి కార్యనిర్వహక కమిటీ సభ్యులు



ఆరెల్లి శ్రీనివాస్, గోలి కొమురయ్య, బిర్రుయాకయ్య, మాజీ సర్పంచ్ ముత్యం సంపత్, బిర్రు పూలమ్మ, మాధవరెడ్డి, దేవేందర్, ఇంటర్ క్లాస్మేట్స్ శ్యాంస ుందర్‌రెడ్డి, రమణాచారి, పంతిని మాజీ ఎంపీటీసీ ముంజ చేరాలు తదితరులుఉన్నారు.

## చికిత్స పొందుతు వ్యక్తి మృతి

**గూడూరు, మార్చి 29, ప్రభాతవార్త**

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నర్సంపేట ప్రాంతానికి చెందిన గడ్డం అశోక్‌కుమార్ శుక్రవారం మృతి చెందినట్లు ఎస్ఐ నగేష్ తెలిపారు. ఈనెల 28న నర్సంపేటకు చెందిన కుంటం శివకుమార్, గడ్డం అశోక్‌కుమార్‌లు ప్రయాణిస్తున్న ద్విచక్రవాహనాన్ని మండలంలోని మచ్చర్ల వద్ద జాతీయ రహదారిపై ఎదురుగా వస్తున్న ఆయిల్ ట్యాంకర్ ఢీ కొట్టగా శివకుమార్ అక్కడికక్కడే మృతి చెందిన విషయం తెలిసిందే. తీవ్రంగా గాయపడిన అశోక్‌కుమార్‌ను వైద్య చికిత్సకై తరలించగా వైద్యం పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు.

## ఘర్షణలో ఒకరు మృతి

**గూడూరు, మార్చి 29, ప్రభాతవార్త**

మండలంలోని గుండెంగ శివారు ధంజ్యాతండాకు చెందిన తేజావత్ భ ధ్రు ('45) అనే వ్యక్తి రెండు కుటుంబాల మధ్య గొడవల నేపథ్యంలో దాడికి గురై మృతి చెందినట్లు ఎస్ఐ నగేష్ తెలిపారు. ఈ సంఘటన శుక్రవారం జరగగా సదరు వివరాలను ఎస్ఐ తెలిపారు. భధ్రు కుమారుడు లక్ష్మణ్ కొద్ది రోజుల క్రితం మృతి చెందగా దానికి అదే తండాకు చెందిన తేజావత్ నవీన్ కుటుంబం కారణమని ఆరోపించిన క్రమంలో ఈ రెండు కుటుంబాల మధ్య ఘర్ణణ చోటు చేసుకుందని, వీరి మధ్య మాటామాటా పెరిగి కొట్లాటకు దిగారని తెలిపారు. ఈ సంఘటనలో బలమైన దాడికి గురైన భధ్రు మృతి చెందాడని ఎస్ఐ తెలిపారు. కాగా మృతుడి భార్య ఫిర్యాదు మేరకు తేజావత్ నవీన్, అతని భార్య రేణుకలతో పాటు ఆ కుటుంబానికి చెందిన మరో ఇద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ నగేష్ తెలిపారు.

## ప్రజలను ఇబ్బంది పెడుతే సహించం

**ఆత్మకూరు సిఐ క్రాంతికుమార్**




ఎవరైనా ప్రజల పై రౌడియిజం చేసి ప్రజలను భయబ్రాంతులకు గురిచేస్తే సహించబోమని ఆత్మకూరు సిఐ క్రాంతికుమార్ హెచ్చరించారు. లోక్‌సభ ఎన్నికల దృష్ట శుక్రవారం ఆత్మకూరు పోలీస్‌స్టేషన్‌ల్లో రౌడిషిటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. సమాజంలో అందరితో స్నేహపూర్వకంగా వుండి మంచిపేరు తెచ్చుకోవాలన్నారు. చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడితే ఊరుకొబో మని, రానున్న ఎన్నికల సమయంలో ఓటర్లను, ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన మాజీ సర్పంచ్ ఆడెపు దయాకర్

**ఐనవోలు,ప్రభాతవార్త**



ఒంటిమామిడిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ ఆడెపు దయాకర్ బిఆర్ఎస్ పార్టీని వీడి హస్తం తీర్థం పుచ్చుకున్నారు. డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, ఎంపీపీ మధుమతి దంపతుల ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో వర్ధన్నపేట శాసనసభ్యులు కెఆర్ నాగరాజు సమక్షంలో ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనకి ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు.

## మృతుడి కుటుంబానికి సాయం

**కేసముద్రం, మార్చి 29, ప్రభాతవార్త**



పట్టణంలోని బ్రహ్మంగారితండా కాలనీకి చెందిన ఆటో డ్రైవర్ ఎండి అజంఖాన్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబానికి మండల ముస్లిం సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నగదు, బియ్యం సాయంగా అందజేసారు. కుటుంబ సభ్యులను పరామర్శించి మృతుడికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు షేక్ ఖాదర్ మాట్లాడుతూ ముస్లింల సమస్యలపై స్పందించేందుకు మండల కమిటీ ఎల్లప్పుడు అందుబాటులో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో హఫీజ్, నయీం, అక ్బర్, మైబూ, సుభాని, బాషుమియా, యాకుబ్‌పాషా, సర్వర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ హుస్సేన్‌నాయక్ కలిసిన బిజేపి నాయకులు

**కొత్తగూడ మార్చి 29 ప్రభాతవార్త**



జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ గా నియమించడి మొట్ట మొదటి సారిగా మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి వచ్చిన జాతోత్ హుస్సేన్‌నాయక్ ను శుక్రవారం కొత్తగూడ బిజేపి మండల నాయకులు జిల్లా కేంద్రంలో జరిగిన సన్మాన కార్యక్రమం లో ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజేపి గిరిజన మోర్చా వనబందు సెల్ రాష్ట్ర కన్వీనర్ బోడ నవీన్‌నాయక్, బిజేపి మండల అధ్యక్షులు యాదగిరి మురళి మాజీ ఆధ్యక్షులు జాడి సారయ్య, మండల ప్రధాన కార్యదర్శి తోటకూరి మధు, సీనియర్ నాయకులు గంగాపూరి బిక్షపతి, గుగులోత్ రూప్లానాయక్, పిన్నింటి రవీందర్, రామనర్స య్య, యాకయ్య, బోడ సుమన్‌నాయక్ తదితరులు

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి భారీగా చేరిక

**ఐనవోలు,మార్చి29,ప్రభాతవార్త**



బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు భారీగా కాంగ్రెస్‌లో చేరారు. శుక్రవారం మండల కేంద్రంలో డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, ఎంపీపీ మార్నేని మధుమతి ఆధ్వర్యంలో వివిధ గ్రామాల నుండి దాదాపు 600మంది బిఆర్ఎస్ కార్యకర్తలు వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మాజీ సర్పంచ్‌లు ఆడెపు మంజుల యాదగిరి, కర్మిళ్ల ప్రేమలత పూర్ణచందర్‌రావు, మాజీ ఉప సర్పంచ్ అడ్డగుడి సతీష్, మోలుగూరి మహేందర్, పైండ్ల యాదగిరితో పాటు తదితరులు ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ

**గూడూరు, మార్చి 29, ప్రభాతవార్త**

గూడూరు శివారు తాళ్లతండాకు చెందిన మాలోతు మాన్‌సింగ్ ఇటీవల విద్యుద్ఘాతంతో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను మహబూబాబాద్, డోర్నకల్ ఎమ్మెల్యే మురళీనాయక్, రాంచంద్రునాయ ుక్‌లతో పాటు మాజీ ఎంపి బలరాంనాయక్‌లు శుక్రవారం పరా మర ్శించారు. ఈ సందర్భంగా వారు మాన్‌సింగ్ చిత్రపటం వద్ద పూలు చల్లి నివాళులర్పించారు. డోర్నకల్ ఎమ్మెల్యే సమీప బంధువైన మాన్‌సింగ్ దశదినకర్మ కార్యక్రమానికి వారు హాజరయ్యారు. వీరి వెంట కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రసిడెంట్‌తో పాటు పలువురు ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.






# ఎన్ని పార్టీలు మారినా ప్రజా సేవ కోసమే

**- ప్రజలకు అన్నం పెట్టడం తప్ప**

**- ఏనాడు అన్యాయం చేయలేదు**

*మల్హర్‌రావు, మార్చి 29, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన తాడిచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో గురువారం కాంగ్రెస్ నాయకులు పెద్దపల్లి జెడ్పిచైర్మన్, మంథని మాజీ శాసనసభ్యులు పుట్ట మధుపై రాజకీయ అవగాహనా లేని నాయకులు ఇష్ట రీతిగా మాట్లాడడం సరికాదని, నిజ నిజాలు తెలుసుకోవాలని 2007 సంవత్సరం లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి హవా నడుస్తున్న సమయంలో ఈ ప్రాంత ప్రజలకు జరుగుతున్న అన్యాయంపై అధికారంలో ఉన్న మీ నాయకుడితో విభేదించి బయటకు వచ్చారే తప్ప, డబ్బు కోసం కాదని డబ్బే కావాలనుకుంటే అధికార పార్టీని విడి బయటకు వచ్చేవారు కాదని అది గమనించాలని తెలిపారు. అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు డైరెక్టర్లుగా గెలిపించి వైస్ చైర్మన్ పదవిలో కూర్చోబెడితే ఎవరి ప్రయోజనం కోసం పార్టీ మారారు ప్రజలకు సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. 2009లో ప్రజారాజ్యం పార్టీ నుండి పోటీచేసినప్పుడు కనీవిని ఎరుగని రీతిలో మంథని ప్రజల నుండి వచ్చిన మద్దతులో ప్రస్తుతం మాట్లాడుతున్న నాయకులు కూడా ఉన్నారని గుర్తు చేశారు. మా నాయకుడు అధికారంలో ఉన్న లేకపోయినా పేద, బలహీన వర్గాల ఆకలి తీర్చడానికి, ఆపదలో ఆదుకోవడానికి తప్ప ఆస్తులు అంతస్తుల కోసం ఎప్పుడు పార్టీ మారలేదని అదేవిధంగా కాంగ్రెస్ నాయకులు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చ కపోతే ఎన్నుకున్న ప్రజలే మీ పార్టీని, ఉచిత వాగ్దానాలు చేసిన నాయకుల్ని నిలదీసే రోజు వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సొసైటి చైర్మన్ చెప్పాల రామారావు, డైరెక్టర్లు మల్క రాజేశ్వరరావు, మాచర్ల సురేష్ గౌడ్, సుంక రాము, పొట్ల రాజమ్మ మండల పార్టీ అధ్యక్షులు కుంభం రాఘవ రెడ్డి, మాజీ జెడ్పిటీసి గోనె శ్రీనివాస్‌రావు, మండల నాయకులు ఎండి తాజొద్దిన్, మండల యూత్ అధ్యక్షులు జాగిరి హరీష్, ఎంపీటీసి రావుల కల్పన, మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## పోచయ్య కుటుంబానికి అండగా జయశంకర్ ఫౌండేషన్

*కాళేశ్వరం (మహాదేవపూర్), మార్చి 29, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో శుక్రవారం రోజున అనారోగ్యంతో ఫలేంద్రపు పోచయ్య మరణించారు విషయం తెలుసుకున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి పోచయ్య పార్థివ దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. చిరు సహాయంగా పోచయ్య కుటుంబానికి రెండు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాంబరాతి పోషన్న, జాడిగట్టయ్య, గడ్డం దుర్గయ్య, జోడు మల్లయ్య, గడ్డం స్వామి, రేగుల భాస్కర్, జోడు మహేష్, అట్టెం రాజేందర్, యూత్ ఇన్చార్జి చింతకింది రాజు, తదితరులు పాల్గొన్నారు.

## చిన్న కోడెపాకలో 13న విగ్రహ ప్రతిష్ఠ

*రేగొండ, మార్చి 29, ప్రభాతవార్త*



ఏప్రిల్ 13 తేదిన గణపతి సచ్చిదానంద స్వామి చే గురుదత్త విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం నిర్వహించడం జరుగుతుందని వేద పండితులు కళ్యాణ్ చర్మ తెలిపారు. మండలంలోని చిన్న కోడపాక గ్రామంలో నిర్మించిన శ్రీ గురుదత్త దేవాలయాన్ని శుక్రవారం సందర్శించి విగ్రహ ప్రతిష్ఠాపన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 13వ తేదిన ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి ముఖ్య అతిథిగా శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి హాజరై విగ్రహ ప్రతిష్టాపన చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. కావున భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా తెలిపారు. ఈ ప్రాంతంలో శ్రీ గురుదత్త పర్యటించిన సందర్భంగా ఆయన గుర్తుకు ఆనవాలుగా ఆలయం నిర్మించి ఈ ఆలయంలో దేవతామూర్తులను ప్రతిష్టించడం జరుగుతుందని తెలిపారు. అది ఈ ప్రాంత ప్రజలకు వరంగా మారిందని అన్నారు. కావున ఈ దేవాలయం ఆధ్యాత్మిక పెంపుటకు దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు చక్రవర్తి చర్మ దిలీప్ శర్మ, మహేష్ శర్మ, వామన్ రావు, రాజేంద్రప్రసాద్, వాలంటార్లు బండారి సదానందం, సాదు మహేందర్, బోట్ల లక్ష్మీరాజం, బండారు కుమారస్వామి, బండారు రవీందర్, బైరి రాజిరెడ్డి, సతీష్, వీర చారి, జనార్ధన్, ధర్మేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో గుడ్‌ఫ్రైడే వేడుకలు

*చెన్నారావుపేట, మార్చి 29, ప్రభాతవార్త*

మండలంలోని పలు గ్రామాల్లో గుడ్‌ఫ్రైడే వేడుకలు శుక్రవారం కొనసాగాయి. ఈ వేడుకలను పురస్కరించుకొని మండలంలోని తిమ్మరాయినిపహాడ్, చెన్నారావుపేట, సూర్యపేటతండా, లింగగిరి, జోజిపేటనారాయణతండా, కోనాపురం, ఉప్పరపల్లి తదితర గ్రామాల్లో క్రైస్తవ మతస్తులు గుడ్‌ఫ్రైడే వేడుకల్లో పాల్గొన్నారు. యేసుక్రీస్తును శిలువ వేసిన రోజుకు గుర్తుగా క్రైస్తవులు గుడ్‌ఫ్రైడేను జరుపుకుంటారు. ఇందుకు ఆయా గ్రామాల్లోని చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. యేసు ప్రభువును స్మరించుకుంటూ వారు పాటలు, గీతాలు ఆలపించారు. అలాగే బాదతత్వ హృదయాలతో విచారం వ్యక్తం చేస్తూ యేసుప్రభును స్మరించుకున్నారు.



## నూతన వదూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

*నెక్కొండ, మార్చి 29, ప్రభాతవార్త*



మండలంలోని నాగారం గ్రామానికి చెందిన మిరాల కోమల శ్రీనివాస్ కుమార్తె పావని(రమ్య)-హరీష్‌ల పెళ్లి కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై వదూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రావుల హరీష్‌రెడ్డి, నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట మాజీ మార్కెట్ చైర్మన్ పాల్లాయి శ్రీనివాస్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లి సుబ్బారెడ్డి, చల్లా శ్రీపాల్‌రెడ్డి, చల్లా పాపిరెడ్డి, మేరుగు విజయ, లావుడియా తిరుమల్‌రావు, మహిపాల్‌రెడ్డి, వరంగల్ జిల్లా యూత్, ఎన్ఎస్‌యూఐ(డబ్ల్యూ) ప్రెసిడెంట్ బండి శివ బోడ శ్రీకాంత్, నాయక్, నెక్కొండ మాజీ వార్డు సభ్యులు పొలిశెట్టి భానుప్రకాష్, జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు పార్మతమ్మ, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉప్పలి లక్ష్మణ, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరంపై పోలీసుల దాఢి

*గార్ల, మార్చి29 ప్రభాతవార్త:*

లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు గార్ల బయ్యారం సిఐ భూక్య రవికుమార్ ఆద్వర్యంలో ఎస్సై ఎన్ జీనత్‌కుమార్, పోలీస్ సిబ్బందితో కలిసి శుక్రవారం మండల పరిధి శేరిపురం గ్రామంలో గుడుంబా స్థావరంపై దాఢులు నిర్వహించారు. ఈసందర్భంగా 300లీటర్ల బెల్లంపానకంను ద్వంసం చేసినట్లు, 30లీటర్ల నాటుసారాను పట్టుకోవడం జరిగిందని, అంతేకాకుండా సంబందిత వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈకార్యక్రమంలో పోలీస్‌సిబ్బంది మంగిలాల్, శ్రీనివాస్, సుధాకర్, శ్రీను, రాము, భద్రు, తదితరులున్నారు.



## మరమ్మత్తుల మాట మరచిన బి.ఆర్.ఎస్.

**- కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మధు వంశీకృష్ణ**

*చిట్యాల, మార్చి 29, ప్రభాతవార్త*



భారీ వర్షాలకు దెబ్బతిన్న చెరువులు, కుంటలు, రోడ్లను, వంతెనలకు మరమ్మత్తులు చేయకుండా బి.ఆర్.ఎస్. పార్టీ చేతులు దులుపుకుందని, మరమ్మతులు చేస్తున్న పార్టీని విమర్శించడం అవివేకమని కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కిరాల మధు వంశీకృష్ణ మండిపడ్డారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బి.ఆర్.ఎస్. పార్టీ కాళేశ్వరం లాంటి భారీ ప్రాజెక్టులో అవినీతికి పాల్పడి నాణ్యతకు తిలోదకాలిచ్చి అడ్డంగా డబ్బు దోచుకుందని ఆరోపించారు. అతి భారీ వర్షాల వల్ల చెరువులు, కుంటలు, రోడ్లు, వంతెనలు, తెగిపోయి రైతాంగం, ప్రజలు అష్ట కష్టాలు ఎదుర్కొన్న పెడచెవిన పెట్టారని తెలిపారు. భూగర్భ జలాలు అడుగంటి, సాగునీరు, లేక పంటలు ఎండిపోతే కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్థత అని ఎమ్మెల్సీ మధుసూదనాచారి ఆనడం అవవేకమని దుయ్యాబట్టారు. ఇకమీదట ఇలాంటి ఆరోపనలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి చినుకుల రాజ కొమురయ్య, ఎంపీటీసి దబ్బెట అనిల్, మండల కో ఆప్షన్ సభ్యులు రాజ్ మహమ్మద్, టౌన్ యూత్ అధ్యక్షుడు అల్లం రాజు తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే ఎమ్మెల్యే దొంతి

*దుగ్గొండి, మార్చి 29, ప్రభాతవార్త*

మండలంలోని నాచినపల్లి గ్రామానికి చెందిన మల్లన్న పారిజాత దంపతుల కుమారుడు తిరుమల్‌కుమార్‌చారి-శ్వేతల వివాహం మండలంలోని గిర్నిబావి కనిష్క ఫంక్షన్ హాల్‌లో జరగగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై అక్షింతలు వేశారు. నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు చెన్నూరి కిరణ్‌రెడ్డి, మాదాసి సాంబయ్య, జయరామ్‌నాయక్, మట్ట రాజు, గుడిపల్లి ధర్మారెడ్డి, నర్సింహారెడ్డి, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసి ఎమ్మెల్యే నాయిని

## -విందులో పాల్గొన్న రాజ్యసభ సభ్యులు అనిల్‌కుమార్‌యాదవ్



ప్రభాతవార్త- బాలసముద్రం:

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని పశ్చిమ శాసన సభ్యులు హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి ముస్లిం సోదరులకు హన్మకొండ జక్రియ ఫంక్షన్‌హాల్‌లో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ ఇఫ్తార్ విందులో రాజ్యసభ సభ్యులు అనిల్‌కుమార్ యాదవ్, రాష్ట్రహజ్ కమిటీ చైర్మన్ కుస్రు పాషా, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ సయ్యద్, అజ్మతుల్లా హుస్సేనీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు అనిల్‌కుమార్‌యాదవ్ మాట్లాడుతూ ముస్లింలకు పరమపవిత్రమైనది రంజాన్‌మాసం. కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు సోదరభావంతో మెలగాలన్నారు. ముందస్తుగా అందరికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీ మాట్లాడుతూ ముస్లింలకు అతి పవిత్రమైన మాసం రంజాన్, నెలవంక చూసినప్పటి నుంచి ప్రారంభమయ్యే ఈ మాసంలో ముస్లిం సోదరులు కఠోరమైన ఉపవాస దీక్షలు చేపడుతారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు ఎంతో నిష్టతో ఉపవాసం ఉంటారని అల్లా అందరిని చల్లగా చూడాలని, మత సామరస్యానికి ప్రతీక రంజాన్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, మేయర్ రాష్ట్ర ఫైనాన్స్ కమిటీ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, రాష్ట్ర గ్రంధాలయ సంస్థ చైర్మన్ డా.రియాజ్, టిపిసిసి కార్యదర్శి ఈ.వి.శ్రీనివాసరావు, పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాసరావు, మాజీ వక్ఫ్‌బోర్డు చైర్మన్ మహమ్మద్ ఇస్మాయిల్‌శంషి, మౌలానా ఫసిఉద్దిన్, మగ్దుం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కార్పొరేటర్లు, జిల్లా మైనార్టీ సెల్ చైర్మన్లు మహ్మద్ అయుబ్, ముజాహిద్, సమీ, మిర్జా, అజీజుల్లాబేగ్, టిపిసిసి సోషల్ మీడియా కార్యదర్శి ముస్తాక్, నేహాల్, జఫర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ భూమిపై పంచాయతీ

## -అక్రమ కబ్జాపై గ్రామస్తుల ఆందోళన

భీమదేవరపల్లి ప్రభాతవార్త:



విశ్వనాధ కాలనీ గ్రామపంచాయతీ భవన నిర్మాణ భూమి కబ్జాపై గ్రామస్తుల ఆందోళన చేశారు. శుక్రవారం గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గత బీఆర్ఎస్ ప్రభుత్వ ఎమ్మెల్యే సతీష్‌బాబు 272 సర్వే నెంబర్ గల 15 నుండి 20 గుంటల భూమిలో గ్రామపంచాయతీ భవన నిర్మాణ శంకుస్తాపన చేయడం జరిగిందని, ఈ భూమి హద్దులకు పక్కన ఉన్న భూమిలో ఇంటిని నిర్మిస్తూ కొంత గ్రామ పంచాయతీ భూమిని కబ్జా చేసి ప్రహరీ గోడ అడ్డంగా నిర్మిస్తున్న కారణంగా గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. ఇటీవల ముల్కనూరు పోలీస్ స్టేషన్‌లో ఇరువురు ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేయగా సర్వే చేసుకుని హద్దులు ఏర్పాటు చేసుకోవాలని అధికారులు సూచించారు. సర్వే చేయకుండా హద్దులు ఏర్పాటు కాకుండానే ప్రహరీ గోడ నిర్మిస్తున్న కారణంగా గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేయడంతో ముల్కనూర్ ఏఎస్ఐ సంపత్ సంఘటన స్థలానికి చేరుకొని గొడవ తీవ్రతలకు కాకుండా నియంత్రించారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు

హసన్ పర్తి ప్రభాతవార్త:

హసన్ పర్తి మండలంలోని మల్లారెడ్డి పల్లి గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ గాజా యుగంధర్ యాదవ్ తన అనుచర గణం సుమారు 50 మంది బీఆర్ఎస్ నాయకులతో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరాడు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరాడు. బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న యుగేందర్ యాదవ్ తన అనుచర వర్గానికి ఎమ్మెల్యే స్వయంగా కండువా కప్పి పార్టీలోనికి సాదరంగా ఆహ్వానించాడు. రానున్న పార్లమెంట్ ఎన్నికలు కాంగ్రెస్ పార్టీ తరపున ఎవరు వచ్చినా కార్యకర్తలంతా సమిష్టిగా పనిచేసే అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని సూచించాడు. ఈ కార్యక్రమంలో హసన్ పర్తి మండల ఎంపీపీ కేతిపాక సునీత, కిసాన్ సెల్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు పలింగి వెంకట్రాం నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తంగళ్ళపల్లి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం వెంటనే రైతులను ఆదుకోవాలి

## -రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్

ప్రభాతవార్త ఎల్కతుర్తి:



ఎల్కతుర్తి మండలంలోని ఎండిపోతున్న పంటలను సందర్శించిన రైతు రక్షణ సమితి నాయకులు భూగర్భ జలాలు తగ్గిపోయి పంటలు ఎండిపోతున్నాయని, ప్రభుత్వం వెంటనే రైతులను ఆదుకోవాలని రైతు రక్షణ సమతి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్‌రావు, జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఎల్కతుర్తి మండలం గోపాలపురం చింతలపల్లి గ్రామంలో నీరు లేక ఎండిపోతున్న వరి పొలాలను జిల్లా రైతు రక్షణ సమితి ఆధ్వర్యంలో పరిశీలించారు. కెనాలి నీరు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. అప్పులు చేసి వ్యవసాయం చేస్తున్న రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు. పంటలను కాపాడుకునేందుకు రైతులు బోర్లు బావులు తవ్విస్తున్న నీరు రావడం లేదు అందువల్ల రైతులకు పంట నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని అన్నారు. లేకపోతే రైతుల పక్షాన పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వంకే రాజు, హింగే రవీందర్, రావుల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# శ్వేతార్కుడికి ఘనంగా వసంతోత్సాభిషేకం

కాజీపేట, ప్రభాతవార్త



కాజీపేటలోని శ్వేతార్క మూలగణపతి దేవాలయంలో శ్వేతార్క గణపతికి ఘనంగా వసంతోత్సాభిషేకం చేశారు. ఆ ఆలయ వైదిక నిర్వాహకులు ఐనవోలు రాధాకృష్ణ శర్మ, ఐనవోలు సాయికృష్ణశర్మల ఆధ్వర్యంలో సంకటహర చతుర్థి వేడుకలను నిర్వహించారు. అంతకు ముందు రైతుల సంక్షేమాన్ని కోరుతూ హోమం, ప్రత్యేక పూజలను కొనసాగించారు. శ్వేతార్కుడికి నిర్వహించిన సప్తవర్ణంలతో చేసిన అభిషేకాన్ని తిలకించిన వందలాది మంది భక్తులు తన్మయత్వానికి గురైనారు. అనంతరం ఆలయంలో భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ మేనేజర్ లక్క రవి, సుదీర్, పుల్యాల అరుణ్‌రెడ్డి, కార్యకర్తలు గంగుల రాజిరెడ్డి, తుమ్మ శ్రీనివాస్, జక్కు రమేష్, దేవులపల్లి సదానందం, పవన్, బాబు, సనత్‌కుమార్, వి.శ్రీనివాసన, చందు, సాయి, రజిత, ఉమాదేవి,రాధ, అనురాద, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

**శ్రీ అభయాంజనేయస్వామి ఆలయంలో..**

కాజీపేట జుబ్లిమార్కెట్‌లోని శ్రీ అభయాంజనేయస్వామి ఆలయంలో సంకటహర చతుర్థి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆ ఆలయ ప్రధాన పూజారి జాగర్లపూడి శ్రీనివాసశర్మ వేదమంత్రోచ్చరణల మధ్య గణపతి హోమం, పంచామృతాలతో అబిషేకం, ప్రత్యేక పూజలు కొనసాగాయి. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.




# నేడు నీటి సరఫరా బంద్

వరంగల్ కార్పొరేషన్, మార్చి 29 ప్రభాతవార్త :

హన్మకొండ నయీంనగర్ నాలా వద్ద ఇంటర్ కనెక్షన్ పనులు కొనసాగుతున్నందున కేయూ సి పిల్టర్ బెడ్ పరిధిలోని ప్రాంతాల్లో శనివారం నీటి సరఫరా ఉండదని బల్దియా ఈఈ బిఎల్ శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నయీనగర్ నాలావద్ద రోడ్డు విస్తరణ పనులకు అనుగుణంగా పైపులైన్ ఇంటర్ కనెక్షన్ పనులు కొనసాగుతున్న క్రమంలో కేయూ సి ఫిల్టర్‌బెడ్ పరిధిలోని ప్రాంతాలైన పబ్లిక్ గార్డెన్ ఏరియా, గుడిబండల్ ప్రాంతం, కొత్తూరు, మచిలీబజార్, పద్మాక్షికాలనీ, యాదవనగర్, విద్యరణ్యపురి, హసన్‌పర్తి, భీమారం, చింతగట్టు, ముచ్చర్లపలి వెల్పుల, వంగపహాడ్, గుండ్లసింగారం, పైడిపల్లి గోపాలపురం, కేయూసీ జంక్షన్ ప్రాంతాల్లో నీటిసరఫరా ఉండదని ప్రజలు గమనించి సహకరించాలని ఈఈ కోరారు.

# నా గురించి నీకేం తెలుసు !

## -వార్త కథనం కాంట్రాక్టర్ ఫైర్ !

ప్రభాతవార్త-పరకాల:

నా గురించి నీకు తెలియదు.నువ్వు రాసిన వార్తతో నన్ను ఎవరూ ఏమి చేయరు.అక్కడ జరుగుతున్న పనులు సజావుగానే జరుగుతున్నాయి.వెంట్రుక కూడా కాదు అని మిషన్ భగీరథ పనులు చేస్తున్న కాంట్రాక్టర్ నాగరాజు విలేకరిపై ఫైర్ అయ్యారు.శుక్రవారం వార్త దినపత్రికలో భగీరథ...నాసి రకం కథ అనే శీర్షిక వచ్చిన కథనంపై ఆయన పలు రకాలుగా హెచ్చరించారు.నువ్వు బయటికి రా...నీ సంగతి చెబుతా అంటూ...లేకపోతే నీ ఇంటికి వస్తా అంటూ బెదిరించాడు.

# ఎమ్మార్పీఎస్ సదస్సును విజయవంతం చేయండి

## -నియోజకవర్గం ఇంచార్జ్ మందరాజు మాదిగ

పరకాల, మార్చి 29, ప్రభాతవార్త

ఏప్రిల్ 1న పరకాల నియోజకవర్గ స్థాయి ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ ఎంఎస్ఎఫ్ అనుబంధ సంఘాల సదస్సును విజయవంతం చేయాలని పరకాల నియోజకవర్గం ఇంచార్జ్ మందరాజు మాదిగ కోరారు.శుక్రవారవం పట్టణంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి శంకర్ మాదిగ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ జాతి భవిష్యత్తు ఎస్సి ఏబిసిడి వర్గీకరణపై ఆధారపడి ఉందని మాదిగ ఉపకులాలకు సమన్యాయం జరగాలంటే వర్గీకరణ లక్ష్యంగా 29 సంవత్సరాలుగా ఉద్యమాలు చేస్తు అనగారిన వర్గాల పక్షాన మాట్లాడుతున్న ఏకైక గొంతుక మందకృష్ణ మాదిగ అని అన్నారు.వచ్చే నెల 1న జరిగే సమావేశానికి మందకృష్ణ మాదిగ హాజరుకానున్నట్లు తెలిపారు.సభను అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చాతాళ్ల రమేష్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇనుముల పూర్ణయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దామెర రవి, జిల్లా నాయకులు బొచ్చు ప్రశాంత్, ఎమ్మెస్ఎఫ్ పట్టణ అధ్యక్షులు బొట్ల యాకూబ్, కోగిల రమేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# జనగామ ఏసీపీగా కొండం పార్థసారథి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



జనగామ నూతన ఏసీపీగా కొండం పార్థసారథి బాధ్యతలను స్వీకరించారు. జనగామ ఏసీపీ దామోదర్‌రెడ్డి ఎన్నికల కోడ్ ఉల్లంఘించారంటూ ఎన్నికలసంఘం డీజీపీకి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీచేశారు. కాగా, నూతన ఏసీపీగా జనగామకు కొండం పార్థసారథిని నియమిస్తు ఎలక్షన్ కమీషన్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేశారు. కాగా, నూతనంగా నియమితులైన ఏసీపీ కొండం పార్థసారథి శుక్రవారం సాయంత్రం జనగామలో బాధ్యతలు స్వీకరించారు. 1998బ్యాచ్‌కు చెందిన పార్థసారథి మొదట పోస్టింగ్ మెదక్‌లో ఎస్ఐగా బాధ్యతలు చేపట్టారు. అదేవిధంగా పధోన్నతిపై సీఐగా నల్గొండ, రాచకొండలో విధులు నిర్వహించినట్లు, అలాగే పధోన్నతిపై డీఎస్పీగా 2023లో కల్వకుర్తిలో బాధ్యతలు నిర్వహించారు. అనంతరం నెలరోజులక్రితం వరంగల్ స్పెషల్‌బ్రాంచ్ బదిలీపై వచ్చిన పార్థసారథిని జనగామ ఏసీపీగా నియమిస్తు ఉత్తర్వులు జారీ చేశారు.

# ఠాణాలో ఫిర్యాదు చేసి..ఐదురోజులైనా పట్టించుకోని పోలీసులు

## -బాధితురాలి అరోపణ

మిర్యాలగూడ, మార్చి 29 ప్రభాతవార్త

మిర్యాలగూడ రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసి ఐదురోజులు గడిచినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, నిందితులపై ఎఫ్‌ఆర్‌ఐ నమోదు చేయడం లేదని మిర్యాలగూడ మండలం కొత్తసామ్యతండాకు చెందిన ఓగిరిజన యువతి ధనావత్ జ్యోతి అరోపించారు. శుక్రవారం స్థానిక అమరవీరులసూప్థం వద్ద ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అమె మాట్లాడుతూ ఈనెల 25న హోలీపండుగ సందర్భంగా అకారణంగా తనపై ధనావత్ చందు, సైదా, కుమార్, వనితతో పాటు పలువురు తనపై ఘర్షణపడి దాడి చేశారని, ఈ విషయమై నిలదీయడంతో వారు మిర్యాలగూడ నుండి కొందరు దుండగులను పిలిపించి తమపై కర్రలు, రాళ్లతో తీవ్రంగా దాడి చేయడంతో తలకు, చేతులుకు గాయాలయ్యాయని, తమ కేకలు విని గ్రామస్తులు అక్కడికి చేరుకోవడంతో దుండగులు కారు వదిలి వెళ్లిపోయారన్నారు. గాయాలపాలైన తనను అసుపత్రికిలో చేర్పించి చికిత్స చేయించారని తెలిపారు. ఈ విషయమై అదే రోజు మిర్యాలగూడ రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ నేటి వరకు ఎలాంటి



ఎఫ్‌అర్‌ఐ నమోదు చేయలేదని, తమనే బెదిరిస్తున్నారని అవేదన వ్యక్తం చేసింది. గ్రామంలో ధనావత్ చందు తమపై బెదిరింపులకు పాల్పడుతున్నాడని, అతని వల్ల తనకు ప్రాణహని ఉందని, తమ కుటుంబానికి న్యాయం చేయకపోతే జిల్లా ఎస్పికి పిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. అమె వెంట ధనావత్ సైదా, మంగాలున్నారు. ఈ విషయమై మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ నరేష్‌ను వివరణ కోరగా హోలీ పండుగ రోజు ఘర్షణ పడిన మాట వాస్తవమేనని, ఇరువర్గాల వారు మాట్లాడు కుంటామని చెప్పారన్నారు. లేని పక్షంలో ఇరువర్గాలపై కేసు నమోదు చేస్తామన్నారు.

# అధైర్య పడొద్దు..అండగా ఉంటాం, మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

## నియోజకవర్గస్థాయి బిఅర్‌ఎస్ కార్యాలయం ప్రారంభం

మిర్యాలగూడ, మార్చి 29 ప్రభాతవార్త

అధికారం శాశ్వతం కాదని..పార్టీ పటిష్టతకు కార్యకర్తలే బలమని, వారికి అన్ని విధాలా అండగా ఉంటామని అధైర్య పడవద్దని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. శుక్రవారం స్థానిక రెడ్డికాలనీలో పార్టీ నియోజకవర్గస్థాయి కార్యాలయాన్ని నల్లగొండ పార్లమెంట్ పార్టీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు తిప్పన విజయసింహారెడ్డి, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్‌తో ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎన్నికల్లో గెలుపు, ఓటములు సహజమని, నియోజకవర్గంలో పార్టీ పటిష్టత కొరకు తన శక్తివంచన లేకుండా కృషి చేయడంతో పాటు పార్టీ కార్యాలయంలో అందరికి అన్ని వేళలా అందుబాటులో ఉంటూ అండగా నిలుస్తానన్నారు. నియోజకవర్గంలో పార్టీ సంస్థగా పటిష్ఠంగా ఉందని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు పార్టీ శ్రేణులు సమిష్టిగా పనిచేయాలన్నారు. అనంతరం పార్టీ లోక్‌సభ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి, టిఅర్‌ఎస్ అధినేత కె.చంద్రశేఖర్‌రావు నాయకత్వంలో రాష్ట్రంలో పార్టీ బలంగా ఉందని, కాంగ్రెస్ పార్టీ అరాచకాలు అగడాలను అరికట్టడంలో పార్టీ శ్రేణులకు అండగా నిలుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ నారాయణరెడ్డి, నల్లగొండ జిల్లా మాజీ రైతు బంధు అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎన్‌బిఅర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ప్రదానకార్యదర్శి బోగవెల్లి వెంకట రమణచౌదరి(బాబి), వైస్ఎ ంపిపి అమరావతి సైదులు, బిఅర్‌ఎస్ మండల





పార్టీ అధ్యక్షులు సైదులు యాదవ్, పాలుట్ల బాబయ్య, కరుణా కర్‌రెడ్డి, అలగడప పిఎసిఎస్ చైర్మన్ వెలి శెట్టి రామకృష్ణ,నాయకులు పునాటి లక్ష్మిన ారాయణ, ధనావత్ చిట్టిబాబ ున ాయక్, సంపత్, నామిరెడ్డి యాద గిరి రెడ్డి, అధికారప్రతినిధి పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, వింజం శ్రీధర్, సంక్రాంతి లక్ష్మణ్‌రావు,సాధినేని శ్రీనివాస్‌రావు, ఎండి షాయబ్, ఎంపిటిసి సుజాతబాలునాయక్, మాజీ తాజా సర్పంచులు చౌగాని బిక్షంగౌడ్, పాశం నర్సింహ్మారెడ్డి, ఎలకాని సుజాతరమణ,బోగబోయిన రాజుయాదవ్, ధనావత్ సైదానాయక్, భాణావత్ లలితాసక్రునాయక్, కౌన్సిలర్లు, వివిధ మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రూ.2.50 లక్షలు పట్టివేత

ఆత్మకూర్(ఎస్),29మార్చి,ప్రభాతవార్త:

ఎంపి ఎన్నికల కోడ్‌లో భాగంగా శుక్రవారం పోలీసులు వాహనాలు తనిఖీలు చేస్తుండగా, ఆత్మకూరు,నెమ్మికల్ గ్రామాల మద్యలోగల రోడ్డుపై ట్రాలీ ఆటోను తనికీ చేశారు.మద్రిపెడ బంగ్లాకు చెందిన బోయిని మల్లేష్ అనే వ్యక్తి వద్ద నుండి 2.50 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు

# ఘనంగా టిడిపి అవిర్భావ దినోత్సవ వేడుకలు

మిర్యాలగూడ,మార్చి 29 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ 42వ అవిర్భావ దినోత్సవ వేడుకలు శుక్రవారం మిర్యాలగూడలో ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ ఇంచార్జి బంటు వెంకటేశ్వర్లు స్థానిక పార్టీ కార్యాలయంలో టిడిపి జెండా అవిష్కరించి నాయకులు, కార్యకర్తలు స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పేదలు బడుగు బలహీనవర్గాల అభివృద్ధి కాంక్షిస్తూ స్వర్గీయ నందమూరి తారక రామారావు పార్టీ స్థాపించినట్లు పేర్కొన్నారు. 2లకే బియ్యం, ఎస్‌సి,ఎస్‌టి,బిసిలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించిన ఎన్టీఅర్ స్ఫూర్తితో చంద్రబాబునాయకుడు సారధ్యంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో పార్టీ ప్రజలకు రాజకీయంగా అందుబాటులో సాగుతుందన్నారు. టిడిపి పట్టణ కన్వీనర్ వడ్డెబోయిన శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాయకులు నసీరొద్దీన్‌బాబా, చిలుకల వెంకన్నయాదవ్, అనంతరాములు, చవల వెంకటేశ్వర్లు,ప్రభాకర్, సత్యనారాయణ, కాంతాచారి, వెంకట్‌రెడ్డి, నవీన్, శోభన్ తదితరులు పాల్గొన్నారు.

# గాదరి అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి

## :రామలింగయ్యయాదవ్

మిర్యాలగూడ, మార్చి 29 ప్రభాతవార్త



నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డిపై గాదరి కిషోర్ అనుచితవ్యాఖ్యలు మానుకోవాలని పిసిసి నాయకులు పగిడి రామలింగయ్యయాదవ్, మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, ఎస్సీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నర్సింగ్ వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం స్థానికకాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ దొంగనోట్లు, ఇసుకదందా చేసి ప్రజల వ్యతిరేకత కూడ గట్టుకున్న కిషోర్ కాంగ్రెస్ అభ్యర్థి గురించి మాట్లాడడం సిగ్గు చేటన్నారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు జిల్లా అధ్యక్షులు నాగార్జున, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు షేక్ ఇమ్రాన్, వెంకటేశ్వర్లు, ఎన్ఎస్‌యు, యువజన కాంగ్రెస్ నాయకులున్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మిర్యాలగూడ, మార్చి 29 ప్రభాతవార్త



మిర్యాలగూడ మండలంలోని నందిపాడ్ సబ్‌స్టేషన్ పరిధిలో ఈనెల 30న శనివారం ఉదయం 9గంటల నుండి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు మిర్యాలగూడ మండల విద్యుత్ ఎఇ అమం ్సింగ్‌నాయక్ తెలిపారు. శుక్ర వారం స్థానికంగా అయన మాట ్లాడుతూ 33/కెవి విద్యుత్ లైన్ కింద ఉన్న చెట్ల కొమ్మలను తొలగించేందుకు మిర్యాలగూడ మండల సబ్‌స్టేషన్ పరిధిలోని చిల్లాపురం, చిల్లాపురంతండా, శాంతినగర్, ఐలాపురం, కుంటకిందితండా, వాటం ్ట్యాంక్‌తండా, నందిపాడ్, రవీంద్రనగర్ గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ గృహ, వాణిజ్య వినియోగదారులు, రైతులు విద్యుత్ సిబ్బందికి, అధికారులకు సహకరించాలన్నారు.

# ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

నేరేడుచర్లటౌన్ మార్చి 29 ప్రభాతవార్త



నేరేడుచర్ల మండలం, పట్టణంలో గుడ్ ఫ్రైడేని అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. నేరేడుచర్ల మునిస్పాల్టీ పరిధిలోని రామాపురంలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు నిర్వహించారు. ఏసుక్రీస్తు సిలువను మోసే కార్యక్రమం నేరేడుచర్ల నుండి శాంతినగర్ మీదుగా రామాపురం గ్రామంలో 14 స్థలాల సిలువ మార్గాన్ని క్రైస్తవసోదరులందరు ఉపవాస దీక్షతో భక్తి ప్రవత్తులతో శాంతియుతంగా నిర్వహించారు. చరిచ్ ఫాదర్ సాగర్‌రాజు యేసుక్రీస్తు మానవాళి పాపాల కొరకు తన రక్తాన్ని చిందించి కల్వరిలో శిలువపై తన ప్రాణాలు అర్పించాడని దానికి చిహ్నంగా మనం గుడ్ ఫ్రైడే వేడుకను జరుపుకుంటున్నామని పవిత్రమైన ఈ శుక్రవారంనుండి అందరు సోదర ప్రేమ కలిగి ఉండాలని, శాంతియుతమైన జీవితాన్ని జీవించాలని, ఒకరికొకరు సహాయం చేసుకోవాలని, ఏసుక్రీస్తు చూపిన శాంతియుత మార్గంలో జీవించాలని తెలిపారు. మండలంలోని దిర్శించర్ల గ్రామంలో చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి రాపోలు నర్సయ్య, క్రైస్తవ గుడి పెద్దలు చింతమల్ల సైదులు, వేముల ఫ్రాన్సిస్, పాశం లూకాస్, గండమల్ల పాపయ్య, కొమ్మారెడ్డి ప్రకాశ్‌రెడ్డి, పసల బర్ధలోము, కొదమగుండ్ల బాలస్వామి, కొదమగుండ్ల శ్రీను, వేముల రవి, వేముల వినోద్, రామాపురం క్రైస్తవులు పాల్గొన్నారు.

# క్రీస్తు చూపిన మార్గంలో పయనించాలి

## ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, మార్చి 29 ప్రభాతవార్త



గుడ్‌ఫ్రైడే వేడుకలను శుక్రవారం మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా క్రిష్టియన్లు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మిర్యాలగూడ మండలం ఉట్లపల్లి గ్రామంలో పరిశుద్ధాత్మ అగ్నిమినిస్ట్రీస్‌చర్చిలో జరిగిన ప్రత్యేక ప్రార్థనలకు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్) ముఖ్యఅతిధిగా హాజరుకాగా ఫాస్టర్లు దీవెనలు చేశారు. ప్రార్ధనల అనంతరం ఎమ్మెల్యే గుడ్‌ఫ్రైడే శుభాకాంక్షలు తెలిపి క్రీస్తు చూపిన మార్గంలో పయనించాలని కోరారు.

# కర్షక మిత్రను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**ఊటూర్ సొసైటీ అధ్యక్షుడు ముద్దసాని ప్రదీప్‌రెడ్డి**

**లక్ష్మీపూర్‌లో సర్వసభ్య సమావేశం రసభాస**

మానకొండూర్, ప్రభాతవార్త :



రైతులకు కర్షకమిత్ర ద్వారా సంఘం ఆధ్వర్యంలో రుణాలు అందజేస్తున్నామని సద్వినియోగం చేసుకోవాలని ఊటూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు ముద్దసాని ప్రదీప్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఊటూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశం రసభాసగా కొనసాగింది. ఊటూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు ముద్దసాని ప్రదీప్‌రెడ్డి అధ్యక్షతన లక్ష్మీపూర్‌లో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా సొసైటీ సీఈఓ ముట్టిపల్లి రవీందర్ చైర్మన్‌తో పాటు డైరెక్టర్లను వేదికపైకి రావాలని ఆహ్వానించగా డైరెక్టర్లను అని చూడకుండా చైర్మన్ అవమాన పరుస్తున్నారని అసహనం వ్యక్తం చేస్తూ జేరిపోతుల సతీష్, పడాల చక్రవర్తిగౌడ్, మందల సంపత్‌రెడ్డి, పల్లె సత్యనారాయణరెడ్డి, దొమ్మటి మల్లేష్‌గౌడ్, రేపాక భాగ్యమ్మ, 6గురు సభ వేధికపై కూర్చోకుండా సభ్యులతో పాటు కూర్చున్నారు. సంఘం రైతులకు డైరెక్టర్లకు మధ్య కాసేపు సమావేశం రసబాస కొనసాగింది. అనంతరం సీఈఓ రవీందర్ అర్థ వార్షిక నివేధిక, ఆదాయ వ్యయాలు ఎజెండా అంశాలను సంఘం సభ్యులకు చదివి వినిపంచారు. ఈ సందర్భంగా గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వడ్ల కొనుగోలు చేయాలని పలు గ్రామాల రైతులు సభ దృష్టికి తీసుకువచ్చారు. వెల్ది గ్రామంలో 1197 సర్వే నెంబర్‌లో మూడెకరాల భూమిని ప్రభుత్వం కేటాయించినప్పటికీ రైస్ మిల్ ఎందుకు నిర్మించలేకపోతున్నారని గ్రామ రైతులు అడిగారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ ముద్దసాని ప్రదీప్‌రెడ్డి మాట్లడుతూ సొసైటీ పరిధి గ్రామాలలో తరుగు లేకుండా వేసవికాలం వరిపంట వడ్లను రైస్ మిల్లర్లు కొనుగోలు చేసే విధంగా తన వంతు కృషిచేస్తానని రైతులకు హామీఇచ్చారు. ప్రతి కొనుగోలు సెంటర్ వద్ద గ్రామంలోని ఐదుగురు సభ్యులను నియమించి కొనుగోలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన బోనస్ 500రైతులకు అందేలా సొసైటీ సభ్యుల ఆమోదంతో తీర్మానం చేస్తామని తెలిపారు. సొసైటీ పరిధిలోని పెట్రోల్ బంకును నెలరోజుల్లో అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. సీడ్ ప్లాంట్ ఓవర్ డ్యూ డబ్బులు ఇవ్వాల్సిన యాజమాన్యాలపై కోర్టులో చెక్కు బౌన్స్ కేసులు వేసామని త్వరలోనే డబ్బులు రికవరీ అవుతాయని సభ్యులకు తెలిపారు. అంతేకాకుండా సంఘం రైతులకు సొసైటీ తరఫున బోనస్ అందించాలన్నదే తన లక్ష్యమని ప్రదీప్‌రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ ఎడ్ల సతీష్‌కుమార్, డైరెక్టర్లు ఎర్ర మల్లయ్య, కంకణాల నరసింహారెడ్డి, జాంత లక్ష్మి, అసిస్టెంట్ సీఈఓ ఎడ్ల స్వామిరెడ్డి, మాజీ జడ్పీటీసీ సుగుణాకర్, రైతులు, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

# సొంతగూటికి మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి బీజేపీ పార్టీలో నుండి కాంగ్రెస్‌లోకి

**నియోజకవర్గంలో మారుతున్న రాజకీయ సమీకరణాలు**

మానకొండూర్, ప్రభాతవార్త :



మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ బీజేపీ పార్టీకి రాజీనామచేసి సొంతగూటి కాంగ్రెస్ పార్టీలో శుక్రవారం చేరారు. హైదరాబాద్‌లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మతి దీపదాస్‌మున్షి సమక్షంలో మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ బీజేపీ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్యే ఎన్నికల్లో మానకొండూర్ బిఆర్ఎస్ టికెట్ ఆశించినప్పటికీ పార్టీ టికెట్ ఇవ్వకపోవడంతో ఆరెపల్లి మోహన్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామచేసి బీజేపీ పార్టీలో చేరారు. మానకొండూర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆరెపల్లి మోహన్ పోటీలో నిలబడగా ఓటమి చెందారు. దీంతో పార్లమెంట్ టికెట్ ఆరెపల్లి మోహన్ ఆశించినప్పటికీ బీజేపీ పార్టీలో ప్రాధాన్యత ఇవ్వకపోవడంతో బీజేపీ పార్టీకి ఆరెపల్లి మోహన్ రాజీనామా చేస్తూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి రాజీనామ లేఖను అందజేశారు. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్, తెలంగాణ కో ఇంచార్జీ రోహిత్‌చౌదరి, ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జి మతి దీపదాస్‌మున్షి సమక్షంలో ఆరెపల్లి మోహన్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీజేపీ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలోకి విచ్చిన ఆరెపల్లి మోహన్‌కు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ నేతలు స్వాగతం పలికారు. కాంగ్రెస్ పార్టీ సొంతగూటికి ఆరెపల్లి మోహన్ చేరారని పలువురు చర్చించుకుంటున్నారు.

# బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు



మానకొండూర్, ప్రభాతవార్త :

మానకొండూర్ బిఆర్ఎస్ పాలనలో పదేళ్లపాటు పదవులు అనుభవించి, స్వార్థపరులు, అవకాశం కోసం బిఆర్ఎస్ పార్టీలో నుండి వెళ్లే వారందరు బ్రోకర్లే అని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటుచేసి విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ గేట్లు ఓపెన్ చేసింది కాంగ్రెస్ పార్టీ కాదని, బిఆర్ఎస్ పార్టీలోని దొంగలను పార్టీ నుండి వెళ్లగొట్టేందుకే కేసీఆర్ గేట్లు ఓపెన్ చేశారని తెలిపారు. బిఆర్ఎస్ పదేళ్ల కేసీఆర్ పాలనలో పార్టీ నేతలు పదవులు అనుభవించి, పార్టీ ఓటమితో జీర్ణించుకోలేని పార్టీ ద్రోహులు వెళ్లడం సిగ్గుచేటన్నారు. బిఆర్ఎస్ పార్టీలోనుండి వెళ్తున్న వారికి కాంగ్రెస్, బీజేపీ టికెట్లు ఇస్తే ప్రజలు వారిని ఓడించక తప్పదన్నారు. తెలంగాణ ఉధ్యమంలో కేసీఆర్ రాష్ట్ర అభివృద్ధి కోసం అన్ని రాజకీయ పార్టీ నేతలను కల్పుకపోయారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీని వీడి కడియం శ్రీహరి, కేకే రావు, రామ్మోహన్, పట్నం మహేందర్, ఆరూరి రమేష్, దయాకర్, సీతారాంనాయక్, వెంకటేష్ వీరితోపాటు ఎందరికో రాజకీయ భవిష్యత్తు ఇచ్చిందే కేసీఆర్ అన్నారు. పార్టీని వీడే ద్రోహులతో బిఆర్ఎస్ పార్టీకి ఎలాంటి నష్టం లేదన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీకి అభ్యర్థులు కరువయ్యారన్నారు. దీంతో బిఆర్ఎస్ పార్టీ నుండి వీడి వెళ్తున్న దొంగలకు కాంగ్రెస్, బీజేపీ టికెట్లు ఇవ్వడం సిగ్గుచేటన్నారు. బిఆర్ఎస్ ఫౌండేషన్ బలంగా ఉందని, కేసీఆర్ వెంట నేడు ఉన్న వారంతా నికాసైన కార్యకర్తలు, ఉధ్యమకారులన్నారు. బిఆర్ఎస్ కార్యకర్తలు ఆందోళన చెందవద్దని రాబోయే రోజుల్లో పార్టీకి మంచి రోజులు రానున్నాయన్నాయని తెలిపారు. పార్టీని వీడి వెల్లిన నేతలకు తిరిగి వస్తే గేట్లు క్లోజ్ చేసుకోవడం తప్పదన్నారు. జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బోయిన్పల్లి వినోద్‌కుమార్ గెలుపొందడం ఖాయమని జివిఆర్ ధీమవ్యక్త చేశారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, మండల బిఆర్ఎస్ నాయకులు గోపాల్‌రెడ్డి, శాతరాజు యాదగిరి, ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, నెల్లి శంకర్, వంశీధర్‌రావు, ఆంజనేయులు, పిండి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



టిడిపి పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పార్టీ శ్రేణులు జిల్లా కేంద్రంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ పెద్దపల్లి జిల్లా మాజీ అధ్యక్షుడు అక్కపాక తిరుపతి, పెద్దపల్లి పార్లమెంట్ ఉపాధ్యక్షులు అందె భాస్కరాచారి పార్టీ జెండా ఎగురవేసి అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా అక్కపాక తిరుపతి మాట్లాడుతూ 42 సంవత్సరాల క్రితం హైదరాబాద్ కేంద్రంగా బడుగు బలహీన వర్గాలకు బాసటగా స్వర్గీయ నందమూరి తారకరామారావు పార్టీకి అంకురార్పణ చేశారని అన్నారు. బిసి, ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాధికారం కల్పించే లక్ష్యంతో నాడు ఎన్టీఆర్ పెట్టిన పార్టీ నేటికి బడుగు, బలహీన వర్గాల మదిలో చెరగని ముద్ర వేసిందని అన్నారు. పార్టీ రాబోయే రోజుల్లో తెలంగాణలో పూర్వ వైభవం దిశగా అడుగులు వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మంథని నియోజక వర్గ ఇన్‌ఛార్జి అందె భాస్కరా చారి, పెద్దపల్లి పార్లమెంట్ కార్యదర్శి కోల కిషన్ రావు, టౌన్ అధ్యక్షులు కొప్పుల మురళీ, పెద్దపల్లి మండల అధ్యక్షులు కలవేణ రాజేశం, కమాన్‌పూర్‌మండల అధ్యక్షులు కీర్తి సత్యనారాయణ, రామగిరి మండల అధ్యక్షులు కంటిపూడి రామకృష్ణ, నాయకులు విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు నిరసన దీక్షను జయప్రదం చేయండి

**- మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల**

**రైతు నిరసన దీక్ష సభ ఏర్పాట్లను పరిశీలించిన మాజీ మంత్రి**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



ఈ నెల 30న రైతులకు మద్ధతుగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించనున్న 36 గంటల నిరసన దీక్షకు సంబంధించి ఏర్పాట్లను మాజీ మంత్రి, బిఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ శుక్రవారం పరిశీలించారు. రైతు నిరసన దీక్షను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండిపోయిన యాసంగి పంటలకు నీళ్లు అందించి కాపాడాలని, పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 25వేల పరిహారం చెల్లించాలని, పండిన పంట కొనేటప్పుడు ప్రభుత్వ హామీ మేరకు క్వింటాల్‌కు 500 రూపాయల బోనస్ చెల్లించాలని, రెండు లక్షల రుణ మాఫీ చేయాలని, ప్రభుత్వం హామీ మేరకు ఎకరాకు ఒక్కంటికి 15వేల రూపాయలు రైతు బంధు చెల్లించాలని, బ్యాంక్ అధికారులు రైతులపై చేస్తున్న బలవంతపు రుణ వసూళ్లను వెంటనే ఆపేయాలని, గత ప్రభుత్వం రైబీ బీమా కిస్తు ఆగస్టు 2023 వరకు చెల్లించిందని, రైతు బీమా డబ్బులు వెంటనే చెల్లించి రైతులను ఆదుకోవాలని, శ్రీరాంసాగర్‌లో ఉన్న నీళ్లు విడుదల చేసి తక్షణమే పంటలు కాపాడాలని, కరెంట్ కోతలను అదుపు చేసి, 24గంటల కరెంట్‌ను అందించాలని, రైతు బంధు రాలేదని అడిగితే చెప్పుతో కొట్టండి అన్న మంత్రి వెంకట రెడ్డి రైతులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ ఈ నిరసన దీక్ష చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్ తదితరులున్నారు.

## ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న దాడులపై జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యునికి వినతి

పెద్దపల్లి, ప్రభాతవార్త.

జిల్లాలో ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న దాడులపై జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డెపల్లి రాంచందర్‌కు తెలంగాణ ఎస్సీ, ఎస్టీ జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆరెల్లి మల్లేష్, పెద్దపల్లి ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిషన్ మెంబర్ యాసర్ల రాజ్‌కుమార్ (తిమోతి) వినతి అందజేశారు. జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యునిగా భారత రాష్ట్రపతి ద్వారా నియమితులైన వడ్డెపల్లి రామచంద్రంను ఎన్టీపీసీ జ్యోతి భవన్ గెస్ట్‌హౌస్‌లో శుక్రవారం వారు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. అనంతరం వినతి పత్రాన్ని అందజేశారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న దాడులను నివారించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. వినతి అందించిన వారిలో అరికిల్ల రమేష్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మొదుంపల్లి లక్ష్మిరాజం, లంక లక్ష్మి నర్సయ్య, చిలుక ఎల్లయ్య, ఎదుల్ల రాజయ్య తదితరులున్నారు.

# భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలు



**పరకాల, మార్చి 29, ప్రభాతవార్త**

పరకాల డివిజన్‌లో గుడ్ ఫ్రైడే వేడుకలను శుక్రవారం, క్రైస్తవ సోదరులు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ వేడుకలను పురస్కరించుకొని అన్ని క్రైస్తవ దేవాలయాల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పట్టణంలో గుడ్ ఫ్రైడే సందర్భంగా పట్టణంలో క్రైస్తవ విశ్వాసులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసుక్రీస్తు శిలువను మోస్తూ గీతాలను ఆలపిస్తూ పాదయాత్ర చేశారు. సమస్త మానవళి చేసిన యేసు క్రీస్తును సిలువ వేసిన రోజునే క్రైస్తవులు ముఖ్యమైన పర్వ దినాల్లో ఒకటిగా గుడ్‌ఫ్రైడేను జరుపుకుంటున్నారు. ఈ వేడుకల సందర్భంగా పరకాల పట్టణంలోని మిషన్ కంపౌండ్‌లో గల సీఎస్ఐ చర్చిలో పెద్ద సంఖ్యలో క్రైస్తవులు హాజరై సిలువపై యేసు పలికిన ఏడు మాటలు ధ్యానించి ఏసుక్రీస్తు త్యాగాలను స్మరించుకున్నారు. అనంతరం చర్చి ఫాదర్ ప్రత్యేక గుడ్‌ఫ్రైడే దైవ సందేశంను అందించగా, ఉమెన్స్ ఫెలోషిప్ సభ్యులు ప్రత్యేక గుడ్‌ఫ్రైడే గీతాలను ఆలపించారు. వేడుకల్లో ఆలయ కమిటీ, వెస్లీ చర్చ్ యూత్ సభ్యులు భక్తులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. పట్టణంలోని వివిధ క్రైస్తవ సంఘాల చర్చ్‌ల్లోనూ గుడ్‌ఫ్రైడే వేడుకలను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. పట్టణంలోని చర్చిలో పెద్ది ఎత్తున క్రైస్తవులు పాల్గొని గుడ్‌ఫ్రైడే ప్రార్థనలు చేశారు. ఈ వేడుకల్లో భాగంగా వెస్లీ చర్చిలో జరిగిన ప్రార్థనలలో మున్సిపల్ కౌన్సిలర్లు మడికొండ సంపత్ కుమార్, శనిగరం రజినీ నవీన్ పాల్గొని ఏసుక్రీస్తు సూక్తులు అనుసరణీయమని అన్నారు. క్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలు క్రైస్తవ మార్గంలో నడుస్తున్న వారికి ఎన్నో ఆధ్యాత్మిక సత్యాలను నేర్పిస్తా యన్నారు. ప్రతి ఒక్కరూ సత్య మార్గన్ని అలవర్చు కోవాలన్నారు. తల్లిదండ్రుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. మనిషి చనిపోయేంత వరకు ఏసుప్రభువు బోధనలను స్మరించు కుంటూ సమాజానికి, ప్రజలకు ఎలా ఉపయోగ కరంగా ఉండాలో తెలిపారు.

# సెలువు రోజు సైతం కర్తవ్య నిర్వాహణ

**-అభినందించిన గ్రామస్తులు**

**నల్లబెల్లి, మార్చి 29, ప్రభాతవార్త**

వేసవి కాలంలో మంచినీటి ఎద్దడి ఏర్పడి గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో ఇది గమణించిన గ్రామపంచాయతీ కార్యదర్శి రామారావు, సిబ్బంది సెలువు రోజు సైతం తమ కర్తవ్య నిర్వాహణలో భాగంగా మరమ్మత్తు చేసి గ్రామస్తులకు మంచినీటిని అందించిన సంఘటన వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం రంగాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామంలో గత రెండు రోజులుగా మిషన్ భగీరథ పైప్‌లైన్‌లో సాంకేతిక లోపం జరిగి గ్రామస్తులకు మంచినీరు రాకపోవడంతో వేసవి నీటి ఎద్దడిని తట్టుకోలేక పోతున్నామని స్థానిక పంచాయతీ కార్యదర్శి రామారావు దృష్టికి గ్రామస్తులు తీసుకెళ్లడంతో శుక్రవారం గుడ్‌ఫ్రైడే ప్రభుత్వ సెలువు దినం అయినప్పటికి కర్తవ్య నిర్వాహణలో భాగంగా తన పంచాయతీ సిబ్బందితో సుమారు నాలుగు గంటల పాటు మిషన్ భగీరథ పైప్‌లైన్‌ను సరిచేయడంతో పాటు పూర్తిగా రిపేర్ చేసి గ్రామస్తులకు మంచినీటి అందించడంతో



గ్రామస్తులు, తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య సిబ్బందిని అభినందించారు. దీంతో గ్రామస్తులు నీటి ఎద్దడిని నివారించి మంచినీటిని అందించినందుకు గాను కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది శనిగరం రమేష్, చిరంజీవి, సదయ్య, శ్రీకాంత్, సిబ్బందితో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# హైవేపై దారుణం, భద్రత లేని ప్రయాణం

**మొదటి పేజి తరువాయి :**

హైవే రోడ్డుపై ప్రమాదాలు దారుణంగా జరుగుతున్నాయి. మండల కేంద్రం దాటిన తరువాత హరిత హోటల్ నుంచి పెద్ద మోరీ వరకు రోడ్డు



ఇరుకుగా మారింది. రోడ్డు పక్కన పెద్ద పెద్ద కందకాలు ఉంటున్నాయి. ప్రయాణికులు ప్రయాణం భద్రత లేకుండా పోతుందంటున్నారు. గురువారం రాత్రి బైక్‌పై వస్తున్న ఇద్దరు యువకులకు గుర్తు తెలియలేని వాహనం ఢీ కొట్టింది. దీంతో ఒకరు అక్కడిక్కడమే మృతిచెందారు. మరొకరు సీరియస్‌గా ఉండగా అంబులెన్స్ వరంగల్ తరలించారు. ప్రయాణికులు తెలిపిన విధంగా ముళ్ళకట్ట గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు పెండ్లికార్డులు, బంధువులకు, తెలిసిన వాళ్ళకు పంచేందుకు వెళ్తున్నారు. గ్రామం నుంచి బయలుదేరి తాడ్వాయి సమీపంలోకి వచ్చే సరికి రాత్రి 7.30 దాటింది. చీకట్లో ఎదురుగా వేగంగా వచ్చిన వాహనం ఢీ కొట్టి వెళ్ళింది. వాహనం నడిపే యువకుడికి తలకు తీవ్రగాయమవ్వడంతో అక్కడిక్కడే మృతిచెందారు. రెండవ యువకుడికి కడుపులో బలమైన గాయాలు తగిలి స్పృహ కోల్పోయాడు. ప్రయాణికులు గమనించి అంబులెన్స్‌లో వరంగల్ తరలించారు. ఈ విషయాన్ని సమీపంలోని తాడ్వాయి పోలీసులకు తెలిపారు.



హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాదానికి జరిగిన కారణాలను పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. హై వే రోడ్డుపై ప్రయాణించాలంటే భయమేస్తుందని ప్రయాణికులు అంటున్నారు. వాహనాల వేగాన్ని తగ్గించాల్సిన పోలీసు అధికారులు పట్టించుకుని అదుపు చేయాలని కోరుతున్నారు. ఇసుక లారీలు కూడా అడ్డు అదుపు లేకుండా పోతున్నాయి. శుభమా అని వివాహం నిశ్చయమై బంధువులను పిలిచేందుకు వెళ్తున్న ఇద్దరు యువకులకు వాహనం ఢీ కొట్టడంతో ఒకరు మృతిచెంది మరొకరు కోమాలో ఉన్నారు. ఈ సంఘటనతో ముళ్ళకట్ల గ్రామం శోకసందంగా మునిగిపోయింది.

# వరంగల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి పరిశీలనలో డాక్టర్ బి.నిరంజన్

**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 29 ప్రభాతవార్త :**

మొదటినుంచి పార్టీని అంటిపెట్టుకుని ఉన్న బీఆర్ఎస్ ఉద్యమ నాయకులకే వరంగల్ టికెట్ ఇవ్వాలని బీఆర్ఎస్ అధిష్టానం భావిస్తున్నట్లు తెలుస్తుంది. వరంగల్ జిల్లాలో ముఖ్యంగా అర్బన్ ప్రాంతమైన వరంగల్ లోక్‌సభ పార్లమెంట్ స్థానాన్ని ఏవిధంగానైనా కైవసం చేసుకోవాలన్న ఉద్దేశంతో పార్టీపట్ల నిబద్ధత కలిగి కేయూ విద్యార్థి, అధ్యాపకుడు ఉద్యమ నేపథ్యంతోపాటు ఒక మంచి మేధావిని వరంగల్ పార్లమెంట్‌కు టీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలోకి దింపాలని అధిష్టానం ఆలోచిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. కేయూలో పనిచేస్తున్న కొంతమంది పేర్లతోపాటు ముఖ్యంగా డాక్టర్ బైరి నిరంజన్ పేరు బీఆర్ఎస్‌పార్టీలో ప్రస్తావనకు వస్తున్నదని కొంతమంది మేధావులు, విద్యార్థులు, ఉద్యోగులు తెలిపారు.



## బద్రినారాయణ కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వవిప్

**మహబూబాబాద్, మార్చి 29, ప్రభాతవార్త**



పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు సంకా బద్రినారాయణ తండ్రి సంకా సత్యనారాయణ ఇటీవల మరణించగా శుక్రవారం దశదిన కర్మ సందర్భంగా ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్, కాంగ్రెస్ మానుకోట పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్‌లు సత్యనారాయణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంకా బద్రినారాయణను ఓదార్చి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వారి వెంట సిపిఐ జిల్లా అధ్యక్షుడు విజయసారథి, కాంగ్రెస్, సిపిఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు. కాగా పిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపాల్‌రెడ్డి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

## ఘనంగా గుడ్‌ఫ్రైడే వేడుకలు

**-పలు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు**

**మహబూబాబాద్, మార్చి 29, ప్రభాతవార్త**



క్రీస్తు మరణించిన రోజును తలచుకొని శుక్రవారం రోజున గుడ్‌ఫ్రైడే నిర్వహించారు. ఇందులో భాగంగా జిల్లాకేంద్రంలోని పలు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. క్రైస్తవులు ఉదయాన్నే చర్చిలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఫాతిమా హైస్కూల్లో చర్చి నుండి సిలువను భుజంపై పెట్టుకొని ర్యాలీగా మత పెద్దలతో శనిగపురం గుట్ట వద్ద ఉన్న చర్చి వరకు వెళ్లారు. అక్కడ ఉడుముల బాలబిషప్ వరంగల్ పీఠాధిపతి ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ ప్రార్థనల్లో ముఖ్య అతిధిగా స్థానిక ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ పాల్గొనగా బాలబిషప్ ఎమ్మెల్యేతో పాటు వార్డు కౌన్సిలర్లు భూక్య శ్రీనులను శాలువాతో సత్కరించారు. ఈ ప్రార్థనల్లో పాస్టర్‌లు సైమన్, శనిగపురం చర్చి పీటర్‌ఫాదర్, రాజాఫాదర్, జోసప్, క్రైస్తవులు పాల్గొన్నారు. కాగా అదేవిధంగా పట్టణంలోని కాకతీయ కాలనీలో ఉన్న ఐపిసి చర్చిలో ఫాస్టర్ జె.మోజెస్, పాస్టరమ్మ లిల్లిల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా యేసు క్రీస్తు వాఖ్యాలు వినిపించారు. ప్రజలు శాంతియుతంగా ఉండాలని అప్పుడే మనస్సుకు ప్రశాంతత లభిస్తుందన్నారు. ఈ ప్రార్థనల్లో సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు

**ఐనవోలు, మార్చి 29, ప్రభాతవార్త**



బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు భారీగా కాంగ్రెస్‌లో చేరారు. శుక్రవారం మండల కేంద్రంలో డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, ఎంపీపీ మార్నేని మధుమతి ఆధ్వర్యంలో వివిధ గ్రామాల నుండి దాదాపు 600మంది బిఆర్ఎస్ కార్యకర్తలు వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మాజీ సర్పంచ్‌లు ఆడెపు దయాకర్, యాకర మంజుల యాదగిరి, కర్మిళ్ల ప్రేమలత పూర్ణచందర్ రావు, మాజీ ఉప సర్పంచ్ అడ్డగుడి సతీష్, మోలుగూరి మహేందర్, పైండ్ల యాదగిరితో పాటు తదితరులు ఉన్నారు.

# కేటీఆర్ మీ కుటుంబ పార్టీ భూస్థాపితం కాబోతుంది



<u>*సంగెం, మార్చి 29, ప్రభాతవార్త:-*</u>

అన్నా కేటీఆర్ ఇక మీ కుటుంబ పార్టీ భూస్థాపితం కాబోతుంది అని సంగెం మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు చొల్లేటి మాధవరెడ్డి అన్నారు. ఈ నెల 27న బిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కల్వకుంట్ల తారకరామారావు ఏకవచన సంభోదనతో అనుచిత వ్యాఖ్యలు చేసిన దానిపై శుక్రవారం రోజున కేటీఆర్‌పై కేసు నమోదు చేయాలని సంగెం పీఎస్‌లో ఎస్సై నరేష్‌కు మాధవరెడ్డి ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ నాయకులు పిటీషన్ ఇచ్చారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిల్లీకి డబ్బుల సంచులు మోసుకెల్తున్నాడని కేటీఆర్ రేవంత్ రెడ్డిపై బహిర్గతంగా కించే పరిచే అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు సంగెం మండల కాంగ్రెస్ పార్టీ పీఎస్‌లో కేటీఆర్‌పై కేసు నమోదు చేయాలని ఎస్సైకి పిటీషన్ ఇచ్చాము అని తెలిపారు. కేటీఆర్ మీ చెల్ల కవిత తీహార్ జైల్లో ఊచలు లెక్కిస్తుంటే నీకు మతి భ్రమించి మాట్లాడుతున్నావు. ఒక మాజీ సీఎం కూతురు ఒక మహిళగా దేశ చరిత్రలోలేని విదముగా లిక్కర్ స్కామ్ దందాలో చేతులు కలిపి నేరస్తురాలుగా రిమాండ్ ఖైదీగా జైల్లో ఊచలు లెక్కబెడుతుంటే ఇది మహిళలోకానికి అవమానపరంగా లేదా కేటీఆర్, నీ చెల్ల చేసిన సిగ్గుమాలిన పనికి దేశ మహిళలు తల దించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడ్డదని ఆయన దూయ్యపడ్డారు. మీ పదేళ్ళ పాలనలో తెలంగాణను దోచుకున్నది, దాచుకున్నది మీ కుటంబ అవినీతి దందా అంతా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలిసే రాష్ట్రంలో మీ పార్టీని ఓడించారని కేటీఆర్ మీ కుటుంబ పార్టీ రాబోయే రోజుల్లో త్వరలోనే భూస్థాపితం కాబోతుందని అన్నారు. కేటీఆర్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌పై నీవు మాట్లాడిన వ్యాఖ్యలను ఉపసంహరించుకొని బేషరతుగా క్షమాపనలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. త్వరలో జరగనున్న లోక్ సభ ఎన్నికలలో మిమ్ములను తెలంగాన ప్రజలు బొంద పెట్టుడు ఖాయమన్నారు. నీవు మాట్లాడిన అనుచిత వ్యాఖ్యాలకు బహిరంగంగా క్షమాపణలు చేప్పకపోతే మీరు తెలంగాణలో ఎక్కడ తిరగబో నివ్వమని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో పరికాల నియోజకవర్గ కాంగ్రెస్ అదికార ప్రతినిధి జనగాం రమేష్, మండల నాయ కులు గుగులోత్ ఈర్య నాయక్, జగన్నాధ చారి, కరుజుగుత్త గోపాల్, ఆగపాటి రాజ్‌కుమార్, టి.సాంబయ్య తదితరులు మండల నాయకులు పాల్గొన్నారు.

# నిస్సిగ్గుగా రాజీనామా చెయ్...

**-పచ్చి అవకాశవాది కడియం**

**-కడియం ఎమ్మెల్యేగా రాజీనామా చేయాలని డిమాండ్..**

**-రాజకీయ చీడపురుగు కడియం**

**-బ్లాక్ మెయిల్ చేసి పదవులు పొందుతారు**

**-కనీస నైతికతలేని నేత కడియం**

**-దళిత నాయకులను ఎదగనీయని కుట్రదారు**

**-బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు,మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్**

<u>*ప్రభాతవార్త-సుబేదారి:*</u>

కుట్రలు, కుతంత్రాలు చేసి అధిష్టానానికి తప్పుడు సమాచారం అందిస్తూ,నీచమైన రాజకీయలు చేసిన వ్యక్తి కడియం శ్రీహరి అని,కనీస నైతికత,వయస్సు పై గౌరవం ఉంటే ముందుగా స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి తర్వాత ఏ పార్టీలోనైనా చేరాలని కడియం శ్రీహరికి మాజీ చీఫ్ విప్ హనుమకొండ బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ డిమాండ్ చేశారు.నిత్యం నీతులు చెప్పే శ్రీహరి కనీసం ఈ సారైనా పాటించాలని సూచించారు.ఏ పార్టీలో ఉన్నా,స్వలాభం కోసం,నీ రాజకీయ ఎదుగుదల కోసం ఆ పార్టీలో తనకన్నా ముందున్న నాయకులను,కార్యకర్తలను అణచివేసి అహంకారపూరితంగా వ్యవహరించిన కుట్రలు అనేకం ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.గతంలో టీడీపీలో పని చేసినప్పుడు ఆ పార్టీ నేత చంద్రబాబును బ్లాక్ మెయిల్ చేసి అనేక పదవులు అనుభవించారని గుర్తు చేశారు. ఎదుగుతున్న దళిత నాయకులపై కుట్రలు చేసి, చాడీలు చెప్పిన నీచమైన చరిత్ర అంటూ విమర్శించారు.గత అహంకారపూరిత చర్యలు మరిచి తెలంగాణ కోసం నేనూ,కెటీఆర్,పెద్ది నిస్వార్థంతో పార్టీలోకి ఆహ్వానించామన్నారు.బిఆర్ఎస్‌కి రాగానే నీ స్వార్థానికి విజయరామారావు, రాగమళ్ళ పరమేశ్వర్, దొమ్మాటి సాంబయ్య, పసునూరి దయాకర్, అరూరి రమేష్‌లు నీ కోసం,నీ పదవుల కోసం బలైపోయారని వివరించారు.సిట్టింగ్ ఎమ్మెల్యేను రాజయ్యను కాదని నీకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించారన్నారు. నీతి,నిజాయితీ అంటూ నీవు బ్లాక్ మెయిల్ చేసి నీ బిడ్డ కోసం వరంగల్ ఎంపీ టికెట్ సాధించావని వివరించారు.నీ మీద, కావ్య అభ్యర్థిత్వంపై అనేక మంది ఉద్యమకారులు, దళిత సంఘాలు వ్యతిరేకించినా వారిని ఒప్పించే ప్రయత్నం చేశారన్నారు.కానీ,రాత్రికి రాత్రే కాంగ్రెస్ పార్టీతో ప్రత్యేక ప్యాకెజీ ఏర్పాటు చేసుకుని నువ్వూ, నీ బిడ్డ ఓ లేఖను విడుదల చేయడం సిగ్గుచేటన్నారు.

**పదవులన్నీ అనుభవించిన కడియం: పెద్ది**

పార్టీలోకి వచ్చిన కొద్ది కాలానికే ఎన్ని పదవులు ఉంటే అన్నింటిని అనుభవించిన చరిత్ర కడియం శ్రీహరిదంటూ నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గుర్తు చేశారు.పార్టీ అన్నీ పదవులను అనుభవించిన అధికారం కోల్పోగానే ద్రోహం చేసే చరిత్ర కడియం శ్రీహరిదంటూ విమర్శించారు.ఇప్పటి నుంచి శ్రీహరి రాజకీయ విలువలు, నిజాయితీ అంటూ నీతులు చెప్పడం రాత్రికి రాత్రి కాంగ్రెస్‌లో చేరేందుకు ప్యాకేజీకి సిద్ధమయ్యావని అధికారం ఎక్కడ ఉంటే అక్కడ ఉంటూ నీతులు చెప్పడం నీకు రివాజుగా మారిందన్నారు.కడియం శ్రీహరి లాంటి వ్యక్తుల నుంచి కాంగ్రెస్ పార్టీ వాళ్లు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.రేపటి నుంచి కాంగ్రెస్‌లో కూడా ఇద్దరిని కలువనియ్యరని గుర్తుచేశారు.మా పార్టీ నుంచి వచ్చే వారి పట్ల కాంగ్రెస్ నాయకులు జాగ్రత్తవహించాలని హెచ్చరించారు.

**దళిత ద్రోహి : కడియం**

జడ్పీ చైర్ పర్సన్ సుధీర్ కుమార్ మాట్లాడుతూ బిఆర్ఎస్‌కు షాక్ అని అంటున్నారు.కానీ,ఇది కాంగ్రెస్‌కే షాక్ అని అన్నారు. ఎందుకంటే ఏ ఎమ్మెల్యేను ఓర్వకుండా, దళితులను ఎదుగనియకుండా చేశారని అన్నారు. కడియం శ్రీహరి దళిత ద్రోహి అని అన్నారు. ఉద్యమకారుడు, కార్పోరేటర్ జోరిక రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కూడా ఏ ఒక్క దళితున్ని కూడా ఎదగకుండా చేస్తారని అన్నారు.



మానుకోవాలని సూచించారు.ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా ఎమ్మెల్యేగా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఉద్యమకాలమంతా టీడీపీలో ఉండి తర్వాత టీఆర్ఎస్‌లో చేరినా నీకు ఎంపీ పదవి,ఆ తర్వాత ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ, నీ కోసం వరంగల్ ఎంపీ ఉప ఎన్నికలు తెచ్చారని వివరించారు.తర్వాత ఖాళీగా ఉంటున్నావంటే మరో సారి ఎమ్మెల్సీ ఇచ్చారని చెప్పారు. ఎమ్మెల్సీగా ఉంటూ స్టేషన్ ఘన్‌పుర్‌లో రాజకీయం చేస్తే అక్కడి సిట్టింగ్ ఎమ్మెల్యేను కాదని నీకు ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చారన్నారు.తాజాగా నీ బిడ్డకు ఎంపీ టికెట్ సైతం ఇచ్చారని చెప్పారు.ఇన్ని పదవులు అనుభవించేందుకు ఎందరో దళిత,ఉద్యమ నాయకులు త్యాగాలు చేశారని అంశాన్ని గుర్తుంచుకోవాలన్నారు.ఇప్పుడు కుట్రలు, కుతంత్రాలు చేసి దళిత నాయకులను బలహీన పరుస్తారని విమర్శించారు.దీనివల్ల కాంగ్రెస్ పార్టీకి నష్టమే కాని, లాభం కాదని అభివర్ణించారు.ఈ మీడియా సమావేశంలో జడ్పీచైర్మెన్ సుధీర్‌కుమార్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి, గండ్ర వెంకట రామణారెడ్డి, నన్నపునేని నరేందర్, మాజీ చైర్మన్‌లు నాగుర్ల వెంకటేశ్వర్లు, మర్రి యాద వరెడ్డి, సుందర్ రాజ్ యాదవ్, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మైనారిటీ నేత నయీమొద్దీన్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం వద్ద కడియం దిష్టి బొమ్మ దహనం చేశారు.




## టీఎస్‌డబ్ల్యూఆర్ గురుకుల ప్రవేశం కోసం దరఖాస్తు ఆహ్వానం

<u>*దుగ్గొండి, మార్చి 29, ప్రభాతవార్త*</u>

సాంఘీక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాల దుగ్గొండి 6,7,8,9వ తరగతిలో అందుబాటులో గల బ్యాక్లాగ్ ఖాళీల(బీఎల్‌పి) సీట్లను బర్తీ చేయుటకు 2024-25 విద్యా సంవత్సరం కొరకు తెలంగాణ అంతటా ఉన్న తెలంగాణ సాంఘీక గురుకుల(టీఎస్‌డబ్ల్యూఆర్) విద్యాలయాలు, తెలంగా గిరిజన సంక్షేమ గురుకుల (టిటిడబ్ల్యూఆర్) విద్యాలయాల్లో ప్రవేశం కొరకు అర్హులైన విద్యార్థుల నుండి దరఖాస్తు కోరుతుంది. ఆన్‌లైన్ ఫారం కొరకు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.టిఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్.ఏసీ.ఇన్‌ని సంప్రదించాలని, దుగ్గొండి టిఎస్‌డబ్ల్యూఆర్ఎస్ ప్రిన్సిపాల్ జీ.రజిని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## సమస్యలతో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి పోటెత్తిన ప్రజలు

<u>*వరంగల్ కలెక్టరేట్, మార్చి 29, ప్రభాతవార్త:-*</u>



వరంగల్ తూర్పు నియోజకవర్గం ఇన్ని రోజులు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లేకపోవడంతో సమస్యలు తెలుపుకునేందుకు వీలు లేక పొగ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిసి, గత రెండు రోజుల క్రితం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ప్రారంభించగ ఆ విషయం తెలుసుకొని ప్రజలు శుక్రవారం పలు సమస్యలతో వరంగల్‌లోని ఓ సిటీలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి ప్రజలు పోటెత్తి తరలి వచ్చి వినతి పత్రాలు అంద జేశారు. నగరంలో చాలా చోట్ల ప్రజల సమస్యలు ఉన్నాయంటూ చెప్పడం జరిగింది. సమస్యలతో వినతి పత్రాలు అందించిన వారిలో ఎక్కువ జక్కులొద్దిలోని గుడిసే వాసులు పెద్ద ఎత్తున తరలివచ్చి వారి సమస్యలను మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీదర్ రావుకి విన్నపించకున్నారు. మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీదర్‌రావు వెంటనే స్పందించి మీ సమస్యలు మా ఇంటి సమస్యగా భావిస్తున్నామని అన్నారు. అదికారులతో చర్చించి ప్రతి ఒక్కరి సమస్యలు తీరుస్తానని అన్నారు.

## యూనివర్సిటీ కాంట్రాక్టు అధ్యాపకులు అందరిని రెగ్యులరైజ్ చేయాలి

<u>*ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 29 ప్రభాతవార్త :*</u>



తెలంగాణ రాష్ట్రంలోని 14విశ్వవిద్యాలయాలలో పనిచేసే 1445మంది కాంట్రాక్టు అధ్యాపకులు అందరిని రెగ్యులరైజ్ చేయాలని శుక్రవారం హన్మ కొండలోని వారి నివాసంలో తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ మహ్మద్ రియాజ్‌ని తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్టు టీచర్ జేఏసీగా కలిసి ప్రభుత్వం దృష్టికి తీసుకపోయి విశ్వవిద్యాలయాలలో పని చేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులు అందరిని రెగ్యులరైజ చేసే విధంగా ప్రయత్నం చేయాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. దానికి స్పందిస్తూ డాక్టర్ మహ్మద్ రియాజ్ మాట్లాడుతూ తాను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోధ్, ఆర్డీ.ప్రసాద్, డా.కె.మధుకర్‌రావు, డా.చీకటి శ్రీనివాస్, డా.విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ టికెట్ మాదిగలకే ఇవ్వాలి

## -జడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ టికెట్ మాదిగలకే ఇవ్వాలని, మాదిగలకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం పార్టీకి నష్టం జరిగే ప్రమాదం ఉందని జడ్పీస్టాండింగ్ కమిటీ చైర్మన్, కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకుడు మారపాక రవి అన్నారు. డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్, కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకుడు రవి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్నటువంటి ఎస్సీ మూడు పార్లమెంట్ స్థానాలకు గాను ఇప్పటికే రెండు మరోవర్గానికి ఇవ్వగా మాదిగలకు అవకాశం రాలేదని, కనీసం వరంగల్ స్థానాన్ని అయినా పార్టీ అధిష్టానం మాదిగలకు అందించి మాదిగ సామాజిక వర్గానికి సముచిత స్థానం గౌరవం కల్పించాల్సిన అవసరం ఉందని కోరారు. గత ప్రభుత్వం మాదిగలను విస్మరించిందని, కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగలకు సరైన ప్రాధాన్యత ఇస్తుందనే నమ్మకంతో మాదిగలు ఉన్నారని అన్నారు. అందులో భాగంగా వరంగల్ పార్లమెంట్ స్థానాన్ని మాదిగలకు అందించి మాదిగల అస్తిత్వానికి భంగం కలగకుండా చూడాల్సిన బాధ్యత పార్టీ అధిష్టానంపై ఉందన్నారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలో మెజార్టీ ఓటర్లు ఎస్సీ మాదిగలే ఉన్నందున మాదిగ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికే ఎంపీ టికెట్ ఇవ్వాలని కోరారు. అత్యధిక ఓటర్లు కలిగిన మాదిగలకు సరైన ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరాన్ని పార్టీ ఆలోచించాలని కోరారు. కాంగ్రెస్‌పార్టీ అంటేనే దళితులు, దళితులు అంటేనే కాంగ్రెస్‌పార్టీ అనే ప్రగాఢ నమ్మకం దళితుల్లో ఉంటుందని ఆ నమ్మ కాన్ని నిలబెట్టడంలో భాగంగా అధిష్టానం వరంగల్ స్థానాన్ని మాదిగలకే ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్‌పార్టీ వరంగల్ పార్లమెంట్ స్థానం మాదిగలకు కేటాయిస్తే భారీ మెజార్టీతో గెలిపించి సీఎం రేవంత్‌రెడ్డికి గిఫ్ట్‌గా అందిస్తామని, అధిష్టానం ఎంపీ అభ్యర్థి మాదిగలకు కేటాయిస్తే రానున్న రోజుల్లో పార్టీకి ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు.

## చంద్రరుషిని సన్మానించిన పద్మశాలి సంఘం నాయకులు

జనగామ టౌన్, మార్చి29 ప్రభాతవార్త :



జనగామ జిల్లాకేంద్రంలో జనగామ బార్ కౌన్సిల్ అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన యెనగందుల చంద్రరుషిని జనగామ పద్మశాలిసంఘం నాయకులు (పోపా) శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జనగామ పోపా అధ్యక్షులు దోర్నాల వెంకటేశ్వర్లు, సీనియర్ లాయర్ శ్రీరాం శ్రీనివాస్, పోపా వైస్ ప్రెసిడెంట్ దోర్నాలకుమార్, పోపా అధికార ప్రతినిధి పిట్టల సతీష్, పోపా సహాయ కార్యదర్శిలు మాదాసు ఎల్లయ్య, నల్ల ఆంజనేయులు, కందుల సురేందర్, మంతెన వీరనర్సయ్య, కాంగ్రెస్‌పార్టీ జనగామ జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు సామల పరమేశ్వర్, మంగళంపల్లి లక్ష్మీనారాయణ, బింగియాదగిరి, బత్తిని శ్రీనివాస్, బీమనాదం హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం

తరిగొప్పుల, మార్చి29 ప్రభాతవార్త :

మండలకేంద్రంలోని కాంగ్రెస్‌పార్టీ ఆఫీసులో జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు వగలబోయిన యాదగిరిగౌడ్ అధ్యక్షతన పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా యాదగిరి మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని ప్రకటించిన సందర్భంగా రాబోయే ఎన్నికల్లో మండలం నుంచి భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సోలిపురం మాజీ సర్పంచ్ సిద్దులు, మండల పార్టీ మైనార్టీసెల్ అధ్యక్షుడు పాషా, బీసీసెల్ మండల అధ్యక్షుడు మంద చంద్రయ్య, ఎర్రవల్లి పోచయ్య, చిక్కోటి పోషయ్య, జంపన్న, సిరిగిరి దాసు, రాజు, రవి, సత్తయ్య, లూకా, చెన్నయ్య, వీరన్న, శ్రీనివాస్ పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర ముఖ్యనాయకులకు ఘనసన్మానం

లింగాలఘణపురం, మార్చి29 ప్రభాతవార్త :



రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ ముఖ్యనాయకులను జనగామ కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఘనంగా సన్మానించినట్లు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్ తెలిపారు. శుక్రవారం జనగామ జిల్లా నెల్లుట్ల బైపాస్ రోడ్డు వద్ద వరంగల్ పర్యటనలో భాగంగా నూతనంగా నియమితులైన రాజ్యసభ సభ్యులు ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, ముస్లింమైనార్టీ స్టేట్ కార్పోరేషన్ చైర్మన్ ఎండి.ఫాహీం ఖురిషీ లను జిల్లా కాంగ్రెస్‌పార్టీ తరుపున జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బనుక శివరాజ్‌యాదవ్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి సత్కరించారు. ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్‌పార్టీ నాయకులు సర్వల నర్సింగరాజు, పట్టణ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ జాఫర్ షరీఫ్, మున్సిపల్ 1,2,14వ వార్డుల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు జనార్ధన్, సంజీవరెడ్డి, అజీమ్‌షరీఫ్, సోషల్‌మీడియా నాయకురాలు విజయ, మండల కార్యదర్శి నరేందర్, బింగి భాస్కర్, సోషల్‌మీడియా జిల్లా కోఆర్డినేటర్ దాసరి క్రాంతి, మండల కోఆర్డినేటర్లు పిడుగు రమేష్, బనుక ప్రభాకర్, యూత్ కాంగ్రెస్‌నాయకులు పులిగిల్ల శివ, శేఖర్, ప్రకాస్, రఘు, ప్రభాకర్, ప్రవర్ధన్, అరవింద్, రాజు, శ్రీధర్, అయుబ్, అబ్దుల, శ్రీనివాస్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు వినూత్న పద్ధతిలో స్పోకెన్ ఇంగ్లీష్

జనగామ టౌన్, మార్చి29 ప్రభాతవార్త :

వినూత్న పద్ధతిలో, సులభంగా స్పోకెన్ ఇంగ్లీష్ ఫౌండేషన్‌పై పట్టు సాధించేందుకు గాను ఉచితంగా రెండుగంటల సెషన్ ఏర్పాటు చేసినట్లు సాఫ్ట్వేర్ అండ్ లీడర్షిప్‌లో 28ఏళ్ల అనుభవం కలిగిన కేసిపెద్ది నరసింహరాజు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, యువత, ఉద్యోగస్తులు, వివిధ రంగాల్లో పనిచేస్తున్నవారు ఎంతో ప్రతిభ కలిగి ఉండి ఎంతో హార్డ్‌వర్క్ చేసి ఓపికను ప్రదర్శిస్తున్నా ఇంగ్లీష్ భాషపై పట్టు సాధించడంలో వారికి ఉన్న అపోహవల్ల ఉద్యోగం సాధించడంలో కెరీర్ గ్రోత్‌లో కూడా ఎంతో ప్రభావం చూపుతుందన్నారు. స్పోకెన్ ఇంగ్లీష్‌పై అవగాహన, పట్టుసాధించడం, మనం అనుకున్నంత క్లిష్టమైన పనికాదని, చాలా సింపుల్‌గా నేర్చుకోగలమన్నారు. బేసిక్స్‌ను ఒక క్రమపద్ధతిలో వారికి అర్థం చేయించి వారంతట వారు ముందుకు వెళ్లగలిగే మోడల్‌ను ఈ సెషన్ ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు. స్పోకెన్ ఇంగ్లీష్ ఫౌండేషన్ నేర్చుకోవడానికి ఆసక్తి ఉన్న విద్యార్థులు, యువత, గృహిణిలు, ఉద్యోగస్తులు, నాయకులు ఎవరైనా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. జనగామ పట్టణంలోని చిన్నబస్టాండ్ గేట్ వీది వద్దగల శ్రీలత 5ఇ కోచింగ్ సెంటర్‌లో సెషన్ ఉదయం 10గంటలకు ప్రారంభమవుతుందని, హాజరయ్యే వారు ఉదయం 9.45గంటలకు సెంటర్‌కు చేరుకోవాలని ఈసందర్భంగా వారు కోరారు. మరిన్ని వివరాలకు 9989936476 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

# జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## లక్ష్మయ్య కుటుంబానికి అండగా తీన్మార్ మల్లన్న టీం

పాలకుర్తి, మార్చి29 ప్రభాతవార్త :



పాలకుర్తి మండలం గూడూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం లక్ష్మయ్య తన ఇంటిపేరును తెలుగుదేశంగా మార్చుకున్న లక్ష్మయ్య గత పదహారు సంవత్సరాల నుంచి అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందిన విషయం తెలుసుకున్న తీన్మార్ మల్లన్న ఆదేశాల మేరకు రాష్ట్ర కార్యదర్శి మెనం శ్యాం, జనగామ జిల్లా అధ్యక్షులు మంద దిలీప్‌లు వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. ఈసందర్భంగా లక్ష్మయ్య కుటుంబానికి అండగా ఉంటామని టీం సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి గాడిపల్లి యాకన్న, ప్రవీణ్, సాయిగనేష్, రాజు, సాగర్, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

## జనగామ బార్ కౌన్సిల్ నూతన అధ్యక్షులుగా చంద్రరుషి

జనగామ టౌన్, మార్చి29 ప్రభాతవార్త :



జనగామ జిల్లా బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఎనగందుల చంద్రఋషి గెలుపొందినట్లు ఎన్నికల అధికారులు తెలియచేశారు. శుక్రవారం నిర్వహించిన బార్ అసోసియేషన్ ఎన్నికలకు ప్రధాన ఎన్నికల అధికారిగా శ్రీరాం, సహాయ ఎన్నికల అధికారులుగా పాలకుర్తి రామకృష్ణ, ఆకుల శ్రీనివాస్ వ్యవహరించారు. నూతన బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎనగందుల చంద్రఋషి, ప్రధాన కార్యదర్శిగా ఎన్.సిద్దులు, ఉపాధ్యక్షులుగా ఎన్.బాలకృష్ణ ఎన్నికల్లో విజయం సాధించినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మండలనాయకులు

దేవరుప్పుల, మార్చి29 ప్రభాతవార్త :

దేవరుప్పుల మండలం నల్లకుంట తండా సోషల్ మీడియా కోఆర్డినేటర్ బానోతు నరేష్ వివాహానికి పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీరెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం మండలపార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు, మండల నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో నల్లకుంట తండా అధ్యక్షులు బానోతు శ్రీను, బీసీసెల్ మండల అధ్యక్షులు కాడబోయిన గణేష్, ఎస్సీసెల్ మండల అధ్యక్షులు ఇనుముల నాగరాజు, మాజీ యూత్ అధ్యక్షుడు బోనగిరి యాకస్వామి, సీనియర్ నాయకులు పాండుకృష్ణ, రెడ్డిరాజుల రమేష్, గుగులోతు రాజేందర్, నీరపు చిన్నవెంకన్న, పులిగిల్ల వెంకన్న, రెడ్డిరాజుల యాకన్న, దౌపాటి రవి, సంఘీకుమార్, బానోత్ భాస్కర్, బానోత్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన కౌన్సిలర్

**నర్సంపేట, మార్చి 29, ప్రభాతవార్త**

జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను నర్సంపేట పట్టణ బిజెపి అధ్యక్షులు 4వ వార్డు కౌన్సిలర్ శీలం రాంబాబు ప్రారంభించారు. శుక్రవారం మొదటగా టాస్ వేసి క్రీడాను బిజెపి పట్టణ అధ్యక్షులు 4వ వార్డు కౌన్సిలర్ శీలం రాంబాబు ప్రారంభించి మాట్లాడుతూ యువత విద్యతో పాటు క్రీడా రంగంలో మంచి నైపుణ్యత పొంది క్రీడా రంగంలో కూడా రాణించాలన్నారు. గ్రామీణ ప్రాంత క్రీడలు ప్రతి ఒక్క క్రీడాకారులు చక్కటి ప్రదర్శన ఇచ్చి గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు మీ ప్రదర్శనలు తీయాలని, భవిష్యత్తులో క్రీడా రంగంలో అత్యున్నత స్థాయికి ఎదిగి నర్సంపేట ప్రాంతానికి కూడా మంచి పేరు వచ్చే విధంగా కృషి చేయాలని తెలిపారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమే, ఓడిపోయినా నిరుత్సాహం పడకూడదు. గెలిచాము అని గర్వపడవద్దు. స్నేహపూర్వకంగా క్రీడలను ఆడాలి. ఓడిపోయినా ఓటమి విజయానికి నాందిగా భావించాలి. క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక వికాసానికి



దోహదపడతాయని యువతకు క్రీడల పట్ల ఆసక్తి పెరిగిందన్నారు. యువత కనబరిచిన ప్రతిభ ఆహుతులను ఎంతగానో ఆకట్టుకుందని అన్నారు. ఈ క్రీడలలో విజయం సాధించిన విజేతలకు ప్రథమ బహుమతిగా 40వేల రూపాయల నగదు శీలం అయోధ్య జ్ఞాపకార్థం ప్రథమ బహుమతిగా షీల్డ్‌ను అందజేయనున్నట్లు టోర్నమెంట్ ఆర్గనైజర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో 17వ వార్డు కౌన్సిలర్ గోల్య నాయక్, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి కొంపెల్లి రాజు, గూడూరు సందీప్, వరంగల్ జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి పంజాల రాము, సీనియర్ నాయకులు కూనమల్ల పృథ్వీరాజ్, వరంగల్ జిల్లా కార్యవర్గ సభ్యుడు నూనె రంజిత్, యువ మోర్చా నర్సంపేట పట్టణ అధ్యక్షులు అచ్చ దయాకర్, ప్రధాన కార్యదర్శి భవాని శంకర్, యువ మోర్చా ఉపాధ్యక్షులు కోమల సప్తగిరి, పట్టణ ఉపాధ్యక్షులు మల్యాల సాంబమూర్తి, ఠాకూర్ శివాంజనేయ సింగ్, కందికొండ శీను, మద్దెల శ్రీనివాస్ గౌడ్, కార్యదర్శులు ఠాకూర్ విజయ్ సింగ్, సామల ప్రవీణ్ కుమార్, వరంగంటి రాజ్ కుమార్, కోశాధికారి రవీంద్ర చారీ, ఓబీసీ మోర్చా అధ్యక్షులు తౌటం నిశాంత్, ప్రధాన కార్యదర్శి నరేష్, కిసాన్ మోర్చా అధ్యక్షులు కందికొండ ప్రభాకర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

# వరంగల్ ఎంపి టిక్కెట్ కడియం కావ్యకు ఇవ్వోద్దు

**-కాంగ్రెస్ పార్టీకి దళిత సంఘాల డిమాండ్**

**నల్లబెల్లి, మార్చి 29, ప్రభాతవార్త**

వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా పార్టీలు మారి ఊసరవెల్లి రాజకీయాలు చేస్తున్న స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కుమార్తె కావ్యకు కాంగ్రెస్ పార్టీ నుండి టిక్కెట్ ఇవ్వద్దని దళిత సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో అంబేద్కర్ విగ్రహం ముందు దళిత సంఘాల నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ నేపథ్యంలో ఆ దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలోని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యేగా గెలిచి ఉపముఖ్యమంత్రి నుండి వివిధ శాఖల మంత్రిగా కొనసాగిన కడియం శ్రీహరి పదవుల కోసం ఊసరవెల్లిలా రంగులు మారటం సిగ్గుచేటన్నారు. నేడు బిఆర్‌ఎస్ పార్టీ నుండి స్టేషన్‌ఘన్‌పూర్‌లో



ఎమ్మెల్యేగా గెలిచిన కడియం బిఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాకపోవడంతో తనకూతురుకు వరంగల్ పార్లమెంట్ స్థానం ఇప్పించేందుకు కాంగ్రెస్ పార్టీతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఒప్పందం చేసుకొని కాంగ్రెస్ పార్టీలోకి చేరిన శ్రీహరిని, తన కూతురును దళిత సంఘాలు క్షమించరని వారు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఎంతో మంది మాదిగ సామాజిక వర్గానికి చెందిన నాయకులను రాజకీయ సమాధి చేసిన వ్యక్తి కడియం శ్రీహరి అని వారు పేర్కొన్నారు . వరంగల్ పార్లమెంట్ స్థానం నుండి గెలుపే లక్ష్యంగా చేసే సగటు పార్టీ శ్రేణులు నిరాశకు గురవుతున్నారని వారు గుర్తు చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందించి కష్టకాలంలో పార్టీని నమ్ముకున్న వ్యక్తులను ఎంపి అభ్యర్థిగా ప్రకటించాలని వారు కోరారు. కడియం శ్రీహరి, తన కూతురిలో ఎవరికి ఎంపి సీటు కేటాయించిన దళిత సంఘాలకు తీరని ద్రోహం చేసిన వారు అవుతారని వారు ముఖ్యమంత్రిని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు పరికి కోర్నేల్, బట్టుసాంబయ్య, బొట్ల నరేష్, మొగిళి, అనిల్, రాజు, సమ్మయ్య, సోమ్లానాయక్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# కనిపించని తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**-నాడు పదవులు అనుభవించిన నాయకులు**

**-నేడు అన్న పార్టీని విస్మరణ**

**నల్లబెల్లి, మార్చి 29, ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ప్రజాసమస్యలే తన సమస్యగా అణతి కాలంలోనే తెలుగుదేశం పార్టీని స్థాపించి ప్రపంచంలోనే తెలుగు రాష్ట్ర కీర్తిప్రతిష్టలను నెలకొల్పిన మహనీయుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు పార్టీని స్థాపించి 42 సంవత్సరాలలోకి అడుగు పెట్టినప్పటికి శుక్రవారం ఆమహోన్నతమైన పార్టీకి సంబందించిన ఆవిర్భావ దినోత్సవాన్ని కనుచూపుమేరలో సైతం నిర్వహించకపోవడం బాదాకరమని అన్న ఎన్‌టిరామారావు, పార్టీ అభిమానులు సీనియర్ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేసిన సంఘటన చోటుచేసుకుంది. ఈ సందర్భంగా ఆనాటి నుండి నేటి వరకు తెలుగు దేశం పార్టీయే తమ పరమావదిగా తెలుగువారి ఆరాధ్యుడు అన్న ఎన్‌టిరామారావుపై ఉన్న అభిమానాన్ని వ్యక్త పరుస్తూ వారి నోట వచ్చిన భావోద్వేగ ఆలోచనలు ప్రభాతవార్తకు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 42 సంవత్సరాల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీపై వారు చేసే ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి జవాబుదారితనం లేని సమయంలోనే విశ్వనటుడు డా. స్వర్గీయ. నందమూరి తారకరామారావు ప్రజా వ్యతిరేక కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీని నెలకొల్పి ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా మండల విధానాన్ని ప్రజలకు అందుబాటులో చేర్చి అధికారులు, కర్తవ్య నిర్వాహణలో జవాబుదారి తనంగా ఉండేవిధంగా ఆ మహానుభావుడు నెలకొల్పాడని వారు గుర్తు చేశారు.



అలాంటి పార్టీలో అనేక రకాల పదవులు పొందిన నాయకులు ప్రస్తుతం గత 15 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ కష్టకాలంలో ఉన్న సందర్భంలో పార్టీలు ఫిరాయించి ఆయా పార్టీలలో పదవులు అనుభవిస్తూ తమ ఇంటి పార్టీని విస్మరించడం బాదాకరమని వారు పేర్కొన్నారు. తెలుగు ప్రజల కీర్తిప్రతిష్టను ప్రపంచ నలుమూలల్లో గుర్తింపు తెచ్చిన మహనీయుడు మాజీ ముఖ్యమంత్రి డా. నందమూర్తి తారకరామారావు నెలకొల్పిన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని తెలుగు తమ్ముళ్లు నిర్వహించుకోక పోవడం బాదాకరమని వారు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పుట్టిన పార్టీ అని పదే పదే చెప్పిన చిన్న నాయకుల నుండి ఆది నాయకుల వరకు నాడు పేర్కొని నేడు రాజకీయ ఆపేక్ష కోసం కాంగ్రెస్ పార్టీతో దోస్తు కట్టడం నీచ రాజకీయాలకు నిదర్శనమని వారు దుయ్యబట్టారు. ఇప్పటికైనా నాటి నుండి నేటి వరకు కష్టకాలంలో సైతం పార్టీని పట్టుకొని ఉన్న తెలుగు తమ్ముళ్లను పార్టీ ఆదినాయకుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పట్టించుకొని పార్టీ బలోపేతానికి కృషి చేసి కాంగ్రెస్ పార్టీతో సస్సంబంధాలు లేకుండా ఎన్నటికి కాంగ్రెస్ పార్టీకి తెలుగుదేశం పార్టీ వ్యతిరేకంగానే పోరాడుతుందనే విధంగా పార్టీని భలోపేతం చేయాలని సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రభాతవార్తతో ముఖాముఖిగా పేర్కొన్నారు.

## నర్సంపేట వార్త

**నర్సంపేట, నల్లబెల్లి, చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

# వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు జీవన్ గౌడ్‌కు ఘనంగా సన్మానం

**నర్సంపేట, మార్చి 29, ప్రభాతవార్త**



వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన మోకు దెబ్బ జాతీయ న్యాయ సలహాదారు, సాక్షి పత్రిక లీగల్ అడ్వైసర్, వరంగల్ జిల్లా గోపా సలహాదారు, ఖిలా వరంగల్ గౌడ ముద్దుబిడ్డ తీగల జీవన్ గౌడ్‌ను గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ శాలువా, బోకేతో శుక్రవారం ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ మృధుస్వభావి, సర్వాయి పాపన్న గౌడ్ వారసుడు జీవన్ గౌడ్ బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచే వ్యక్తి అని అన్నారు. ఆయన ఇంకా ఎన్నో పదవులు పొంది ఎంతో మందికి సేవలాందించే అవకాశం ఆ భగవంతుడు ఆయనకు కల్పించాలని కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో పోశాల సారంగపాణి గౌడ్, మదూరి సోమయ్య గౌడ్, ఉమ్మగాని గణేష్ గౌడ్, పోశాల సురేష్ గౌడ్, వరంగల్ జిల్లా మోకుదెబ్బ గౌరవ అధ్యక్షులు ఆరెల్లి శ్రీనివాస్ గౌడ్, హన్మకొండ జిల్లా అధ్యక్షులు తోటకూరి రాందాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల శ్రీరామ్ గౌడ్, సంతోష్ గౌడ్, గడ్డం రాజు, బేడిదే వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవం

**నర్సంపేట, మార్చి 29, ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రివర్యులు, స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు 42 సంవత్సరాల క్రితం మహా నాయకుడు ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాల జీవితాల్లో ఎంతో మార్పు తెచ్చిన మహానీయుడు. అణగారిన వర్గాలను పాలకులగా చేసిన తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం నర్సంపేట పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా నర్సంపేట ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి అడుప నర్సింగరావు మాట్లాడుతూ నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత బడుగు బలహీన వర్గాలకు పెద్ద పీట వేసిన మహానీయుడని అన్నారు. 2రూపాయలకే కిలో బియ్యం, పేదలకు చీర, దోతి, పటేల్ పట్వారి వ్యవస్థ రద్దు చేసి మాండలిక వ్యవస్థ తీసుకువచ్చిన మహోన్నతమైన వ్యక్తి శ్రీ నందమూరి తారక రామారావు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ జనరల్ సెక్రెటరీ వేములపిల్ల సూర్యప్రకాష్ రావు, నర్సంపేట మండల పార్టీ ప్రెసిడెంట్ కొక్కు జంపయ్య, ఎస్‌టి సెల్ అధ్యక్షులు కొర్ర రాజు, లక్ష్మి, పూలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ఎర్రగట్టు వెంకన్న బ్రహ్మోత్సవాలు

**-చివరి రోజు పోటెత్తిన భక్తజనం**

**-ఉత్సాహం చూపని, ఉత్సవ కమిటీ సభ్యులు**

**-అయ్యగార్ల దోపిడీని అరికట్టలేదు**

**-కానరాని వివిఐపీలు**

**-మన్ననలు పొందిన మహా అన్నదానం**



హసన్ పర్తి ప్రభాతవార్త:

హసన్ పర్తి మండల కేంద్రంలోని



ఎర్రగట్టుగుట్ట వద్ద ఐదు రోజులుగా వైభవంగా నిర్వహించబడుతున్న శ్రీ ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారం సాయంత్రంతో ముగిసాయి. హోలీ పర్వదినాన్ని పురస్కరించుకొని మొదలైన బ్రహ్మోత్సవాలు ఐదు రోజులపాటు భక్తుల పూజలు అందుకుంటూ స్వామివారు సమేతంగా గుట్టపై కొలువై ఉంటాడు. వరంగల్ ఉమ్మడి జిల్లాతో పాటు కరీంనగర్, ఖమ్మం, నల్లగొండ, ఆదిలాబాద్, హైదరాబాద్ తదితర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకోవడం జరుగుతుంది. ఈసారి నిర్వహించిన బ్రహ్మోత్సవాల్లో సుమారు 5 లక్షల మంది దర్శించుకున్నట్లు ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కిషన్ రావు తెలిపాడు. భక్తుల రాకను ముందే ఊహించిన ఆలయ సిబ్బంది వారికి కావలసిన ఏర్పాట్లను చేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూసినట్లు ఆయన తెలిపాడు, భక్తులకు త్రాగునీరు, వైద్య శిబిరాలు పోలీసు బందోబస్తు, వాలంటీర్ల సేవలను ఉపయోగించుకొని జాతరను ఘనంగా ముగించడం జరిగిందని ఈవో తెలిపాడు.

**-చివరి రోజు పోటెత్తిన భక్తజనం...**

బ్రహ్మోత్సవాలు ప్రారంభమైన రోజు నుంచి మంద కోడిగా హాజరైన భక్తులు చివరి రోజైన శుక్రవారం ఉదయం నుంచి పెద్ద సంఖ్యలో హాజరై క్యూలైన్‌లలో బారులు తీరారు. ధర్మదర్శనంతో పాటు ప్రత్యేక దర్శనం, శీఘ్ర దర్శనం క్యూలైన్‌లలో కూడా గంటల కొద్దీ భక్తులు వేచి ఉండటం విశేషం. స్వామివారు అమ్మవారితో కలిసి శుక్రవారం సాయంత్రం 6 గంటలకు గుట్ట నుంచి క్రిందికి వచ్చి తమ తమ రథాల ద్వారా హసన్ పర్తి, భీమారం ఆలయాలకు చేరుకున్నప్పటికీ రాత్రి 12 గంటల వరకు భక్తులు మొక్కులు చెల్లించుకోవడం జరిగిందని పూజారులు తెలిపారు.

**-ఉత్సాహం లేని ఉత్సవ కమిటీ...**

బ్రహ్మోత్సవాలు మొదలవటం కంటే నెల రోజుల ముందే జాతర కమిటీని నియమించడం ఆనవాయితీగా వస్తుంది. కానీ ఈసారి జాతర మరో పది రోజులు ఉండగా తూతూ మంత్రంగా ఉత్సవ కమిటీ అంటూ ప్రకటించారు. దీంతో ఉత్సాహంగా పనిచేస్తామని తలచిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నిరుత్సాహపడ్డారు. వీధి లేక ఎర్రగట్టు వెంకన్న స్వామిపై భక్తితో కందువాలు కప్పుకొని జాతరలో తిరిగారు. జాతర ప్రచారంలో అనేక లోపాలు ఉండడంతో ఈసారి భక్తుల రాక గణనీయంగా తగ్గి ఉంటుందని స్వామివారి భక్తులు బహిర్గతంగానే వాపోతున్నారు. ఉత్సవ కమిటీలో అనేకమంది ఉండడంతో అవగాహన లోపం ఏర్పడి జాతరను



సక్రమంగా నిర్వహించలేదని ఆరోపణల సైతం వెల్లువెత్తుతున్నాయి. దీనికి తోడు స్థానిక ఎమ్మెల్యే అందుబాటులో లేకపోవడం ఒక కారణంగా చర్చించుకుంటున్నారు.

**-అయ్యగార్ల దోపిడి ఆగలేదు...**

ఎర్రగట్టు వెంకన్న స్వామి జాతర ఆలయ అభివృద్ధి, భక్తుల మనోభావాలను కాపాడుట కంటే అయ్యగార్ల ఆదాయం పెంచుటకే నిర్వహిస్తున్నట్లుగా కొట్టొచ్చినట్లు కనబడుతుంది. వందల ఏళ్లుగా బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నప్పటికీ ఆలయ ప్రాంగణం చుట్టు ప్రక్కలు కానీ, భక్తులకు కావలసిన వసతులు కానీ, స్వామివారి ఆదాయం కానీ పెరిగిన దాఖలాలు ఎక్కడా కనపడవు. కానీ దినదినాభివృద్ధిగా జాతరకు అయ్యగార్ల ఆదాయం మాత్రం గణనీయంగా పెరుగుతుంది. దీనికి కారణం స్వామివారి దర్శనానికి వచ్చే భక్తుల నుంచి నిలువు దోపిడీ చేసినంత చందంగా డబ్బులను, వస్తువులను గుంజుకోవడం ఆనవాయితీగా వస్తుంది. దీంతో భక్తులు ఎర్రగట్టు వెంకన్న దర్శనానికి వచ్చుటకు నిరాశక్తితో చూపుతున్నట్లు కొంతమంది దాతలు తెలిపారు. ఇప్పటివరకు ఆలయ ప్రాంగణమంతా దాతల సహాయంతో మాత్రమే అభివృద్ధి చెందిందని, ఆలయ ఆదాయం ద్వారా ఎలాంటి అభివృద్ధి జరగలేదని, దీనికి ప్రధానమైన కారణం అయ్యగార్ల బహిర్గత దోపిడీనని స్వామి భక్తులు బాధతో వెలుబుచ్చుతున్నారు. ఈసారి ఎలాగైనా అయ్యగార్ల దోపిడిని అరికట్టాలని, భక్తుల మనోభావాలు దెబ్బ తినకుండా ప్రశాంతంగా స్వామివారిని దర్శించుకొని, భక్తులు మొక్కులు చెల్లించుకునేటట్లు చూస్తామని తెలిపిన అది నెరవేరకపోవడం బాధాకరం. రానున్న రోజుల్లోనైనా రెండు గ్రామాల ప్రముఖులు, స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ చూపి అయ్యా గార్ల దోపిడిని కట్టడి చేయకుంటే ఎర్రగట్టుగుట్ట జాతర ప్రాముఖ్యత మసకబారుతుందని పలువురు దాతలు హెచ్చరిస్తున్నారు.



**-కానరాని వీవీఐపీలు...**

రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో వరంగల్ ఉమ్మడి జిల్లాకు చెందిన నాయకులు జాతరకు హాజరవుతారని భావించినప్పటికీ అది జరగలేదు. ఉమ్మడి జిల్లాలో మంత్రులు కొండా సురేఖ, సీతక్కలతోపాటు సమీప జిల్లా అయిన కరీంనగర్ నుంచి మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరై స్వామివారిని దర్శించుకునే అవకాశాలు ఉండే. కానీ వారికి ఆహ్వాన పత్రాలను అందించి ఆహ్వానించకపోవడం విడ్డూరం. జిల్లాలో ఉన్న ఉన్నతాధికారులు ద్వితీయ శ్రేణి నాయకత్వం సైతం ముఖం చాటేశారు. దీంతో వివిఐపీలు లేని జాతరగా నిలిచిపోయింది.

**-మన్ననలు పొందిన మహా అన్నదానం...**

ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి జాతర ప్రాంగణంలో విశ్వక్సేన సేవా సమితి సభ్యులు నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమం భక్తుల మన్ననలను పొందింది. ప్రతిరోజు వందలాది మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడాన్ని భక్తులు కొనియాడుతున్నారు. తిరుపతి దేవస్థానంను తలపించే విధంగా కళ్యాణ మంపంలో భక్తులను ప్రశాంతంగా కూర్చోబెట్టి వారికి కావలసిన ప్రసాదాలను వడ్డించి ప్రశాంతమైన భోజనాన్ని ఏర్పాటు చేయడం భక్తుల మనసును దోచుకుంది. విశ్వక్సేన కమిటీ సభ్యులైన పాపిశెట్టి వెంకటేశం, శీలం పృధ్వీరాజ్, సట్కూరి సంతోష్, సాంబయ్య, కృష్ణమూర్తిలు ఐదు రోజులపాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి భక్తుల మనల్ని పొందారు.

జయశంకర్ వార్త
జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

## కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా కుమార్

చిట్యాల, మార్చి 29, ప్రభాతవార్త



కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడుగా మండలంలోని చల్లగరిగా గ్రామానికి చెందిన తడక కుమార్ ను నియమించారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాష్ రెడ్డి నియామక ఉత్తర్వులను కుమార్‌కు అందజేశారు. తన నియామకానికి కృషిచేసిన రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుదిళ్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డికి, రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, చిట్యాల మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ మూల శంకర్ గౌడ్ కు కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శిగా నకిరబోయిన రజిత

నర్సంపేట, మార్చి 29, ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శిగా నకిరబోయిన రజిత, నర్సంపేట మండల రూరల్ అధ్యక్షురాలుగా సూరం సాంబలక్ష్మిలు నియమితులు కాగా గురువారం వారికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, వరంగల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మలు నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి స్టేట్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతరావు, కర్నాటి పార్వతమ్మలతో పాటు పలువురు నాయకులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజర్ సెక్రటరి మమత, జిల్లా ప్రధాన కార్యదర్శి పావని, నర్సంపేట మాజీ మార్కెట్ చైర్మన్ పాలయి శ్రీనివాస్, నర్సంపేట మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు గజ్జి రాజు, గురిజాల గ్రామ పార్టీ అధ్యక్షుడు గుర్రం అచ్చయ్య, గురిజాల సీనియర్ నాయకులు బండారి చందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

నర్సంపేట, మార్చి 29, ప్రభాతవార్త

మండలంలోని ముత్తోజిపేట గ్రామంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్‌విందులో నర్సంపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మైనార్టీ నాయకులు, నర్సంపేట మండల కాంగ్రెస్ నాయకులు, ముత్తోజిపేట గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

*గార్ల, మార్చి29 (ప్రభాతవార్త):*
40 రోజుల ఉపవాస దీక్షల ప్రార్ధనలను పురస్కరించుకొని గుడ్‌ఫ్రైడే ప్రపంచ మానవాళి జీవితాలలో వెలుగులను నింపేందుకు ఏసుప్రభువు ఈలోకానికి వచ్చిండని మనకోసం మరణించేందుకని పాపాలను ప్రాలద్రోలుటకు, పాపులను మన్నిస్తు శిలువ మార్గం వేయబడినాడని ఆర్‌సిఎం చర్చ్ రె. ఫాధర్ దిలీప్‌కుమార్ అన్నారు. లోకరక్షకులు ఏసుక్రీస్తు శిలువమార్గ వేయబడిన ధినం శుభశుక్రవారం వేడుకలను మండలంలోని క్రైస్తవులు శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో క్రైస్తవులు చర్చిలలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్, ఇంధిరానగర్ చర్చిలలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అనంతరం స్థానిక ఇంధిరా నగర్ ఆర్‌సిఎం చర్చ్ ఆద్వర్యంలో పురవీధుల



గుండా క్రైస్తవ సజీవ శిలువ మార్గ ప్రదర్శనను నిర్వహించారు. ఈ సజీవ శిలువ ఏసుక్రీస్తు, రక్షక భటుల, విచిత్ర వేషదారణలతో పురవీధుల గుండా శిలువ మార్గ ప్రదర్శనలో శిలువను మోస్తు ప్రభువు పడిన బాధల ఇతివృత్తాంతాన్ని కళ్ళకు కట్టినట్లుగా ప్రదర్శన దృశ్యాలు అందరిని కన్నీటిని పెట్టించాయి. ఈప్రదర్శనలో క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో ప్రార్ధనలు, పాటలు పాడుతూ భజనలు చేయగా, భక్తులు ఏసుశిలువను తాకి పునీతులై ముక్తిపొందారు. ఈసందర్బంగా దైవజనులు మాట్లాడుతు పాపరహితుడైన ఏసుప్రభువు పాపులమైన మనకోసం శిలువపై ప్రాణాలు ఆర్పించారని, ఏసుప్రభువు మరణంకు ముందు శిలువకు అర్థం లేదని, మరణం తదుపరి శిలువకు రక్షణకు సంకేతకంగా, ప్రేమకు త్యాగానికి గుర్తింపబడుతుందని తెలిపారు. ఏసుక్రీస్తు శిలువమార్గం వేషదారణలో ఆకారపు కిరణ్‌కుమార్, సహాక గురువులు ఫాధర్‌కిరణ్, జోసెఫ్ సిష్టర్ షాలిట్ జైస్ అంజలి, పంతులు బాలస్వామి, రమేష్, దాసు, కిరణ్, ప్రేమ్‌కుమార్, నరేష్, బాలురానా, సచిన్, శశిరేఖ, నిర్మల, రోస్మిన్, బెర్లిన్, బ్రథర్ టికెన్, లారెన్స్, ఆకారపు శ్రీనివాస్, మండల పరిధి క్రైస్తవ సహోదరులు తదితరులున్నారు.

## హుస్సేన్ నాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన విమల్

*గార్ల, మార్చి29 (ప్రభాతవార్త):*



జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులుగా భారత ప్రభుత్వంచే నియమితులైన భారతీయ జనతాపార్టి జిల్లా సీనియర్ నాయకులు జాటోత్ హుస్సేన్ నాయక్‌ను భారతీయ జనతాపార్టి మైనార్టి మోర్చా రాష్ట్రకార్యదర్శి రావూక విమల్‌కుమార్‌జైన్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. శుక్ర్‌వారం జిల్లాకేంద్రంలోని నందనాగార్డెన్‌లో వివేకానంద విద్యాసంస్థలు ఆద్వ ర్యంలో ఏర్పాటు చేసిన పౌరసన్మాన కార్యక్రమంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చాలు అందించి అభినందనలు తెలిపారు. ఈసందర్బంగా భారతప్రభుత్వంచే జాతీయ ఎస్టికమీషన్ సభ్యులుగా నియమితులైనందుకు హర్షం వ్యక్తం చేస్తు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి భవిష్యత్‌లో మరెన్నో ఉన్నత పదవులు అలంకరిం చాలని, ప్రజలకు మరింత సేవలు చేసేందుకు ఆయురారోగ్యాలను అందించాలని విమల్‌కుమార్ ఈసందర్బంగా కోరుకున్నారు.

## కంఠమహేశ్వరుడికి జలబిందెల అభిషేకం

*చెన్నారావుపేట, మార్చి 29, ప్రభాతవార్త*
మండలంలోని పాపయ్యపేట గ్రామంలో గౌడ గీత కార్మికుల కుటుంబాలు కంఠమహేశ్వరుడికి శుక్రవారం జలబిందెల అభిషేకం నిర్వహించారు. గ్రామంలో కంఠమహేశ్వరుడి, ఎల్లమ్మతల్లి, వనం మైసమ్మ వంటి విగ్రహాలను ప్రతిష్టాపన చేసిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే గౌడ కులస్తులు ప్రత్యేకంగా జలబిందెల అభిషేకాలు నిర్వహించారు. ఆచార సాంప్రదాయ బద్దంగా గౌడ కులస్తులంతా కంఠమహేశ్వర ఆలయం వద్దకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బిందెలలో జలాలను తీసుకొచ్చి స్వామివారికి అర్పించారు. అలాగే మహిళలు సైతం కుల దైవానికి దూప దీప నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు. పిల్లా పాపలతో కుటుంబ సభ్యులంతా చల్లంగా ఉండాలని వారు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం కులపెద్ద, అధ్యక్షుడు మేడి ప్రభాకర్‌గౌడ్, గౌడ సంఘం అద్యక్షుడు, గ్రామీణ వైద్యుడు కత్తి స్వామిగౌడ్, గౌడ చిట్టి సంఘం అధ్యక్షుడు బుడిగె నరేందర్‌గౌడ్, మాజీ అధ్యక్షుడు బండి రమేష్‌గౌడ్, మాజీ ఉపసర్పంచ్ మేడి వెంకటేశ్వర్లు, బిఆర్‌ఎస్ గ్రామ పార్టీ అద్యక్షులు బుర్ర సుదర్శన్‌గౌడ్, రవి, వెంకన్న, బుడిగె శ్రీనివాస్, మేడి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## బిల్లు చెల్లింపు... తెరుచుకున్న వాటర్‌ప్లాంట్

### -వార్త కథనానికి స్పందన

*చెన్నారావుపేట, మార్చి 29, ప్రభాతవార్త*






ఎట్టకేలకు పెండింగ్‌లో ఉన్న బిల్లు చెల్లించడంతో వాటర్‌ప్లాంట్ తిరిగి తెరుచుకున్న సంఘటన మండలంలోని లింగగిరి గ్రామంలో నెలకొంది. గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నటువంటి బాలవికాస సంస్థ సహకారంతో కొనసాగే మినరల్ వాటర్ ప్లాంట్ బిల్లు చెల్లించక పోవడంతో అధికారులు విద్యుత్ సరఫరా నిలిపివేశారు. దీనిపై ప్రత్యేక కథనం వార్త దినపత్రికలో వచ్చిన విషయం తెలిసిందే. ఇందుకు గ్రామపంచాయతీ, బాలవికాస వాటర్ ప్లాంట్ కమిటీ శుక్రవారం అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామ తాజా మాజీ సర్పంచ్ మాదారపు భాస్కర్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామస్తులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వారు నివారణ చర్యలు చేపట్టారు. పెండింగ్‌లో ఉన్నటువంటి రూ.14500 విద్యుత్ బిల్లును చెల్లించారు. దీంతో విద్యుత్ అధికారులు వాటర్‌ప్లాంట్‌కు విద్యుత్ సరఫరా పునరుద్దరించారు. వెంటనే నిర్వాహకులు మినరల్ వాటర్‌ప్లాంట్‌ను తిరిగి ప్రారంభించారు. కాగా పత్రికలలో వాటర్‌ప్లాంట్ గురించి రావడం, ఇందుకు స్పందించి తిరిగి పనిచేసేలా చర్యలు తీసుకోవడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్యామ్‌ప్రసాద్, పరకాల రాజన్న,మల్లం సాగర్, కర్ణాకర్, విద్యుత్ సిబ్బంది వెంకటేశ్వర్లు, అశోక్ తదితరులు ఉన్నారు.

## కార్మిక వ్యతిరేక బిజెపి పార్టీకి గుణపాఠం చెప్పాలి

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్,మార్చి29,ప్రభాతవార్త*



రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న బిజెపి పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని సిపియం కేంద్రకమిటీ సభ్యులు జి.నాగ య్య పిలుపు నిచ్చారు. శుక్రవారం గునిగంటి రాజన్న అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి అవినీతిని చట్టబద్ధం చేసి ఎలక్ట్రోరల్ బాండ్ల రూపేనా లక్షల కోట్ల రూపాయలు వసూలు చేసి ఎన్నికల కోసం ఉపయోగించుకుంటుందని ఆరోపించారు. సిబిఐ, సిఐడిని అడ్డం పెట్టుకొని వివిధ పార్టీల నాయకులను బెదిరిస్తూ ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తుందని అన్నారు. అదేవిధంగా ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ ప్రజలకు ఇచ్చిన హామిలను వెంటనే నెరవేర్చాలన్నారు. కరువు వలన నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు. ఈ సమావేశంలో సిపియం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు, అలువాల వీరయ్య, కందునూరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త



**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల**

## ఏప్రిల్ 3న మరిపెడ ప్రెస్‌క్లబ్ ఎన్నిక

*మరిపెడ,మార్చి29,ప్రభాతవార్త*



మరిపెడ మండల ప్రెస్‌క్లబ్ ఎన్నికల ఏప్రిల్ 3న నిర్వహించనున్నట్లు మండల అడ్‌హక్ కమిటీ సభ్యులు శ్రీరంగం శ్రీనివాస్, గాడిపెల్లి శ్రీశైలం, గంధసిరి ఉప్పలయ్యలు తెలిపారు. శుక్రవారం మున్సిపాలిటి కేంద్రంలోని జర్నలిస్టు కాలనీలో సీనియర్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో అడ్‌హక్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా జర్నలిస్టుల కమిటీ ఏర్పాటుకు బైలా రూపొందించారు. కమిటీ బైలా ప్రకారం ఏప్రిల్ 1వరకు సభ్యత్వాలు క్లోజ్ చేయాలన్నారు. సాయంత్రం ఓటర్‌లిస్ట్ ఉంటుందని ఏప్రిల్ 3న నామినేషన్ అనంతరం కమిటీ ఎన్నిక ఉంటుందన్నారు. కమిటీలో భాగస్వామ్యం కావాలనుకునే ప్రతి జర్నలిస్టు మరిపెడ ప్రసెక్లబ్‌లో నిర్వహించే ఎన్నికకు మండల ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు సకాలంలో హాజరై ప్రెస్‌క్లబ్ ఎన్నికలు విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో జర్నలిస్టులు రియాజ్‌పాషా, వీరాంజి, లచ్చయ్య, వేణు, రాజేష్, సీనియర్ జర్నలిస్టు బి.నాగేందర్, ఎస్.కె సత్తార్‌పాష, అక్తర్‌పాష, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

## బంజారా జాతికి దేశంలో గౌరవం దక్కింది

### -బిజెపి ఎంపి అభ్యర్ధి సీతారాంనాయక్

*మహబూబాబాద్,మార్చి29,ప్రభాతవార్త*



ఎస్టి కమిషన్ మెంబర్‌గా హుస్సేన్‌నాయక్ నియామకంతో భారతదేశంలో బంజారా జాతికి గౌరవం దక్కిందని మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి అజ్మీర సీతారాంనాయక్ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటి పరిధిలోని నందన గార్డెన్‌లో బిజెపి సీనియర్ నాయకులు ఎడ్ల అశోక్‌రెడ్డి ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఎస్టి కమిషన్ చైర్మన్ హుస్సేన్‌నాయక్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీతారాంనాయక్ మాట్లాడుతూ మారుమూల గ్రామం నుండి హుస్సేన్‌నాయక్ ఉన్నతస్థాయికి ఎదగడం సంతోషంగా ఉందన్నారు. మోదీ నాయకత్వంలో బంజార కులస్థులకు పెద్దపీట వేస్తున్నారన్నారు. బంజార వర్గానికి కేంద్ర బిజెపి ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలన్నారు. మాజీ ఎంపి గరికపాటి మోహన్‌రావు, మాజీ శాసనసభ్యులు కోండేటి శ్రీదర్, నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, నియోజకవర్గంలోని నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మల్లయ్య మృతి పార్టీకి తీరని లోటు

*మరిపెడ,మార్చి29,ప్రభాతవార్త*
సిపియం నాయకుడు తూము మల్లయ్య మృతి పార్టీకి తీరని లోటని సిపియం జిల్లా కార్యవర్గ సభ్యుడు అలువాల వీరయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని చిల్లంచర్ల గ్రామానికి చెందిన తూము మల్లయ్య(55) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందాడు. పార్టీ ఆధ్వర్యంలో మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అలువాల వీరయ్య మాట్లాడుతూ తూము మల్లయ్య సిపియం పార్టీ ఆర్గనైజర్‌గా, మండల కమిటీ సభ్యునిగా పనిచేశారని గుర్తుచేశారు. ఆయన లేని లోటు కుటుంబానికే కాదు పార్టీకి కూడా తీరని లోటు అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకపోవడానికి పార్టీ కార్యకర్తలందరు ముందుండాలన్నారు. నివాళులు అర్పించిన వారిలో మండల కార్యదర్శి దుండి వీరన్న, నాయకులు బానాల రాజన్న, కందాల రమేష్, అల్లి శ్రీనివాస్‌రెడ్డి, రాజశేఖర్, రామన్న, సోమన్న, కొయ్యడ రామయ్య, బత్యం శ్రీను, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన నాగులమ్మ సుంకు పండుగ

## నాలుగు రోజులుగా వైభవంగా వేడుకలు
## బారీగా హాజరైన భక్తులు
## హాజరైన మంత్రి కుమారుడు సూర్య
## ఆదివాసీ సాంప్రదాయ బద్ధంగా పూజలు
## అమ్మవారి ఊరేగింపుతో ముగిసిన జాతర


*మంగపేట మార్చి29, ప్రభాతవార్త*






మంగపేట మండలంలోని వాడగూడెం గ్రామంలో వెలసిన శ్రీనాగులమ్మ అమ్మవారి సుంకు పండుగను గత నాలుగు రోజుల పాటు అంగరంగ వైభవంగా ఆదివాసీ సంప్రదాయ పద్ధతిలో ఆలయ ప్రధాన పూజారి బాడిశ రామక్రిష్ణ జీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం అమ్మవారి విగ్రహాలను ఊరేగింపు కార్యాక్రమాన్ని రాజుపేట, లక్ష్మీనర్సింహాపూర్, వాగొడ్డుగూడెం గ్రామాల్లో పల్లకిలో తిప్పుతూ భక్తి శ్రద్ధలతో ఘనంగా ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు.

అంతకు ముందు రోజు గోదావరి పుణ్య సా ్నానాల అనంతరం రాత్రి 11,45గంటలకు అమ్మవారి వేల్పుల జెండాలను ఆలయ ప్రాంగణంలో ఎదురుగా పూజలు చేసి తర్వాత అక్కడ వడ్లు పోసి వేల్పుల జేండాలను ప్రతిష్టించారు. అనంతరం రాత్రి 2.15గంటలకు అమ్మవారికి చెందిన ధాలు గుడ్డ మొక్క చరిత్రను కోయ పండితులు నాగుల శ్రీరాములు 2గంటల పాటు వివరించారు. సుంకు పండుగలో సాంప్రదాయ అదివాసీ థీంసా నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి, పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధాన పూజారి బాడిశ రామక్రిష్ణా జీ ఆధ్వర్యంలో నిర్వహించగా పూజారులు వడ్డెలు, మడ్కం లక్ష్మయ్య, బాడిశ నాగరమేష్, సోడి సత్యం, మూయబోయిన విక్రం, కుర్రం పుల్లయ్య, ఈసం సమ్మక్క, కొర్స శ్రీకాంత్, చౌళం భవాణీ, కట్టం సమ్మక్క, తుర్సు చిన్నబ్బాయి, సోడి శ్రీను, ఇర్ప రామక్రిష్ణ, కొముురం ధనలక్ష్మీ, కొముురం పాపారావు, ఆదివాసీ కుల పెద్దలు, కుర్సం విష్ణుమూర్తి, మడ్కం రాజేశ్వర్‌రావు, కుర్సం ముసలయ్య, కారం సాంబయ్య, మడ్కం సురేష్, కుర్సం నరేష్ తదితరులు పాల్గోనగా, పంచాయితీ రాజ్ శాఖా మంత్రి కుమారుడు కాంగ్రేస్ యువజన నాయకుడు ధనసరి సూర్యా శ్రీనాగులమ్మ అమ్మవారికి జాతరకు ముగింపు సందర్బంగా ఆయన హాజరై శ్రీనాగులమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ పూజారులు ఘన స్వాగతం పలికారు. ఆదివాసీ నాయకులు మైపతి అరుణ్‌కుమార్ వివిధ పార్టీలకు చెందిన నాయకులు హాజరై అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు.



# మంగపేట మండలంలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

## శిలువకు యేసును బందించినట్లుగా గ్రామాల్లో క్రిష్టియన్ల బారీ ర్యాలీ

*మంగపేట మార్చి29, ప్రభాతవార్త*




మంగపేట మండలంలో గుడ్ ఫ్రైడే పండుగను క్రిష్టియన్ సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం గ్రామంలో ఏసు క్రీస్తుని శిలువకు వేలాడతీసి ఏవిధంగా చేశారో ఆవిధంగా శిలువకు వేసి చూపించారు. శుక్రవారం గ్రామాల్లో క్రీస్తు పాటలు పాడుతూ ర్యాలీ నిర్వహించారు.శ్రమలను పొంది మరణించిన రోజును మనం ఎందుకు పవిత్రమైన రోజు అంటున్నాయో, క్రీస్తు మరణం మనకు సంపూర్ణ విజయాన్ని సంపాధించి పెట్టిన రోజని, మన రక్షణ కావ్యం విజయవంతం అయిన రోజని, సంపూర్ణమైంది ఆయనను విశ్వసించు వారందరికీ జీవమును, అనుగ్రహమును రక్షణను విముక్తిని సంపాదించి పెట్టిందని. ఏసు క్రీస్తు మరణం ద్వారా మనకు పాప ధాస్యం నుండి విముక్తి చేశారు. నిష్కలమైన గొర్రెపిల్ల వంటి అమూల్యమైన క్రీస్తు భలి ద్వారా ప్రజలు విముక్తి అయ్యారని, అదే విధంగా నేడు ప్రజల కోసం పరలోకం తెరవబడింది. పవిత్ర గురువారమున క్రీస్తు శిషులతో కలిసి పైగదిలో ప్రవేశించి దేవుని గొప్ప వరమైన ధివ్యసస్వాధన భోజనమును స్వీకరించినారు. యేసు క్రీస్తు ప్రభువును నిజమైన శరీర రక్తమును ఆత్మ దైవాత్మమును మనం పోంది ఉన్నామని ఈనాడు పవిత్ర శుక్రవారం రోజున మన స్త్రీ సభకు తల్లి అయిన మరియమ్మతో కలిసి క్రీస్తు చిలువ చెంతన నిలుచుని ఉన్నారని. పవిత్ర శుక్రవారం నమ్మకంతో ఆశతో క్రీస్తు సమాధిపై కప్పబడిన రాయి దొరలు సమయంకై వేచి చూస్తున్నారని. ఆక్షణమున క్రీస్తు ఉత్వన ఉజ్వలంతో మన వృదయాలు ద్రవింపమవుతాయి ఆక్షణమున పరలోకములో పునీతులతో మన తొటి సహోదరుతో కలిసి లేచి ప్రశాసించారు, మీకు వెలుగు ప్రసాధించారు. నీకు వెలుగు ప్రాప్తించారు. ప్రభువు తేజస్సు మీపై వెలుగుతున్నది అని వెలుగెత్తి స్తుతించెదని క్రైస్తవ గురువులు విచారణ గురువులు ఫాధర్ సునీల్, అవినాష్ అన్నారు. కమలాపురం విచారణ క్రైస్తవ సంఘం ఆధ్వర్య ంలో జరిగింది.

# తోపుచర్ల హరిజనవాడలో శ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట

## -500 మందికి అన్నదానం చేసిన గడ్డం బ్రదర్స్

*మాడ్గులపల్లి ప్రభాతవార్త:*

మండలంలోని తోపుచర్ల హరిజనవాడలో శ్రీరేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తోపుచర్ల మాజీ సర్పంచ్ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి తనయులు మాడ్గులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి, ప్రవస భారతీయుడు గడ్డం పురుషోత్తం రెడ్డి బ్రదర్స్ ఆర్థిక సహాకారంతో 500 మందికి అన్నదాన కార్యక్రమం నిరర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ధనలన్నింటిలోనూ అన్నదానం మహా గొప్పదానమని, శ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట సందర్భంగా ఎంతో మందికి అన్నం పెట్టే గొప్ప భాగ్యం కల్పించిన ఎల్లమ్మ తల్లి చల్లని దీవెనలు మా గ్రామ ప్రజలపై ఎళ్లప్పుడు ఉండాలని ఆకాంక్షించారు. భక్తి శ్రద్ధలతో శ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహప్రతిష్ట మహోత్సవాన్ని ప్రశాంతంగా నిర్వహించిన నిర్వహకులకు సహకరించిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దామిడి గోపాలకృష్ణరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు గౌని నిరంజన్, నాయకులు కట్టా శ్రీనివాస్ రెడ్డి, పాల్వాయి మహేష్, పాల్వాయి శ్రీను, వల్లపుదాసు శ్రీను, వల్లపు దాసు చంటి, వల్లపు దాసు అశోక్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## నెల్లికుదురు,నర్సింహులపేట, దంతాలపల్లి, ఇనుగుర్తి, పెద్దవంగర, చిన్నగూడూరు

### భూ వివాదంలో శ్రీకాంత్ రాజు అరెస్ట్

*తిరుమలగిరి, మార్చి 29, ప్రభాతవార్త:-*

తిరుమలగిరి గ్రామ నివాసి వీరవెల్లి కృష్ణాంజలికి చెందిన మోత్కూర్ రోడ్డులో 20 గుంటల భూమిని 2022 సంవత్సరములో తిరువ ులగి రికి చెందిన ఇమ్మడి సోమ నర్స య్య తన అనుచరులతో దౌర్జన ్యంగా, చంపుతామని చెదిరించి రిజిస్ట్రేషన్ చేయించినందుకు శ్రీకాంత్ రాజున తన అనుచరున్ని శుక్రవారం అరెస్ట్ చేసామని ఎస్ఐ సత్యనారా యణ తెలిపారు. వారికున్న భూమిని బలవంతగా బెదిరించి రిజిస్ట్రేషన్ చేపించుకున్నారని ఫిర్యాదులో కేసు నమోదు చేసి, దర్యాప్తు చేసి కేసుతో సంబంధం ఉన్న తాడోజు శ్రీకాంతా చారి అలియాస్ నాగరాజు పత్తెపురం విజయ్‌లను అరెస్ట్ చేసి సూర్యపేట కోర్టులో హాజరు పరిచమని తెలిపారు.

### వరకట్న వేధింపులతో వివాహిత ఆత్మహత్య

*పెన్‌పహాడ్,29మార్చి,ప్రభాతవార్త:*



అదనపు వరకట్న వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది.ఎస్ఐ పెరిక రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పిండిపోలు ఆయోధ్య కుమార్తె చందనను(23) మిర్యాలగూడ వాస్త వ్యులు ఆనందం వేణుతో 2021 సంవత్సరంలో వివాహం జరిపి ంచారు. వేణు ఖమ్మం జిల్లాలోని రైల్వేలో ఉద్యోగం చేస్తున్నాడు.వీరికి 18 నెలల బాబు ఉన్నాడు.కాగా గత కొంత కాలంగా అదనపు వరకట్నం తేవాలని భర్త వేణు,అత్త విజయలక్ష్మి ఇబ్బందులు పెట్టడంతో ఇటీవల పుట్టింటికి వచ్చిన చందనను భర్త వేణు అక్కడికి కూడా వచ్చి వేదించడంతో తట్టుకోలేక రాత్రి వేళ అందరూ నిద్రించిన సమయంలో ఇంట్లో పై కప్పురాడ్‌కు చీరతో ఉరి వేసుకుని మృతి చెందింది. తెల్లవారుజామున 6:30కి తండ్రి వచ్చి చూసేసరికి అప్పటికే మృతి చెంది ఉండటంతో తండ్రి రోదనకు గురయ్యాడు.మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.సంఘటనా స్థలాన్ని డిఎస్పీ రవి, సిఐ సురేందర్‌రెడ్డి,తహసీల్దార్ మహేందర్‌రెడ్డిలు సందర్శించి పరిశీలించారు.

### కేంద్రబలగాల ఫ్లాగ్‌మార్చ్

*పెన్‌పహాడ్,29మార్చి,ప్రభాతవార్త:*



మండల పరిధిలోని లింగాల గ్రామంలో ఓటు హక్కుపై అవగాహన కల్పిసూనత కేంద్ర బలగాలు పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ సురేందర్‌రెడ్డి ,ఎస్ఐ పెరిక రవీందర్‌లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని,సైబర్ నేరాలకు పాల్పడకుండా ఉండాలని,యువత ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలవాలని,మత్తు పానియాలకు లోనుకాకుండా ఉండాలని సూచించారు. అనంతరం కేంద్ర బలగాలు పోలీసులతో కవాతు నిర్వహించారు.ఈ కార్యక్రమంలోే ంంద్రబలగాలసిబ్బంది,పోలీస్ సిబ్బంది ,గ్రామ ప్రజలు దాచేపల్లి సుదాకర్, పాల్వాయి ప్రభాకర్, మామిడి చంద్రం గౌడ్,రణపంగ దుర్గయ్య,సత్యం, వెంకన్న, సతీష్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విగ్రహాల ఊరేగింపు

త్రిపురారం,29మార్చి,ప్రభాతవార్త: మండలంలోని రాజేంద్ర నగర్ గ్రామాలలో నూతనంగా నిర్మించిన యాదవుల ఆరాధ్యదైవం గంగా భవాని విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం శ్రీశ్రీశ్రీ గంగా భవాని పోతురాజు విమాన విగ్రహాలను గ్రామాలలోని పురవీధుల్లో అంగరంగ వైభవంగా, కన్నుల పండుగగా అత్యంత భక్తి శ్రద్ధలతో సంప్రదాయబద్ధంగా ఆనంత ోత్సాహాల మధ్య ఊరేగి ంపుఊరేగింపు జలాధివాస కార్య



క్రమాన్ని నిర్వహిం చారు.అనంతరం వేదశ్రీ కొంకపాక రాధాకృష్ణమూర్తి ఆధ్వర్యంలో వేద పండితుల వేద మంత్రోచ్ఛరణల మధ్య పుణ్య దంపతులు ఆలయ నిర్మాణదాత చెవుల రామయ్యయాద వ్,జానకి,ఆలయ కమిటి చైర్మన్ బొలిగొర్ల సైదులు,లక్ష్మమ్మ, గుడిపాటి లచ్చయ్య,చంద్రమ్మ, రామాలయ దేవస్థాన కమిటి చైర్మన్ గుడిపాటి రవికుమార్,స్వప్న,గుడిపాటి వల రాజు,నాగమ్మ,మైలారుశెట్టి సైదయ్య ,వీరభద్రమ్మ, గుడిపాటి



చంద్రయ్య,పద్మ,గుడిపాటి వెంకన్న, శోభ,రావుల పుల్లయ్య సైదమ్మ తదితరులు పూజాది కార్యక్రమంలో పాల్గొని గణపతి పూజ ,పుణ్యవచనం,రక్షాబంధనం,దీక్షాధారణ,వాస్తు క్షేత్రపాలక నవగ్రహ చతుషష్టి యోగిన్,ప్రధాన హోమాలు,తదితర కార్యక్రమాలు నిర్వహించారు.విగ్రహాలకు ధాన్యాదివాసం,పుష్పాధివాసం,షయ్యాదివాసం చేసిన అనంతరం నీరాజన మంత్ర పుష్పాలు,తీర్థ ప్రసాదాల వితరణ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్య క్రమం లో మాజి ఏఎంసి మర్ల చంద్రారెడ్డి, మై లారుశెట్టి సైద య్య,చెవుల రామ య్య యాదవ్,గుండ్లపల్లి వెంకట్‌రెడ్డి ,తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వ హించారు.

# ఘనంగా టిడిపి అవిర్భావ దినోత్సవ వేడుకలు

మిర్యాలగూడ,మార్చి 29 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ 42వ అవిర్భావ దినోత్సవ వేడుకలు శుక్రవారం మిర్యాలగూడలో ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ ఇంచార్జి బంటు వెంకటేశ్వర్లు స్థానిక పార్టీ కార్యాలయంలో టిడిపి జెండా అవిష్కరించి నాయకులు, కార్యకర్తలు స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పేదలు బడుగు బలహీనవర్గాల అభివృద్ధి కాంక్షిస్తూ స్వర్గీయ నందమూరి తారక రామారావు పార్టీ స్థాపించినట్లు పేర్కొన్నారు

# భూ వివాదంలో శ్రీకాంత్ రాజు అరెస్ట్

తిరుమలగిరి, మార్చి 29, ప్రభాతవార్త:- తిరుమలగిరి గ్రామ నివాసి వీరవెల్లి కృష్ణాంజలికి చెందిన మోత్కూర్ రోడ్డులో 20 గుంటల భూమిని 2022 సంవత్సరములో తిరువ ులగిరికి చెందిన ఇమ్మడి సోమ నర్స య్య తన అనుచరులతో దౌర్జన్యంగా, చంపుతామని చెదిరించి రిజిస్ట్రేషన్ చేయించినందుకు శ్రీకాంత్ రాజున తన అనుచరున్ని శుక్రవారం అరెస్ట్ చేసామని ఎస్ఐ సత్యనారా యణ



తెలిపారు. వారికున్న భూమిని బలవంతగా బెదిరించి రిజిస్ట్రేషన్ చేపించుకున్నారని ఫిర్యాదులో కేసు నమోదు చేసి, దర్యాప్తు చేసి కేసుతో సంబందం ఉన్న తాడోజు శ్రీకాంతా చారి అలియాస్ నాగరాజు పత్తెపురం విజయ్‌లను అరెస్ట్ చేసి సూర్యపేట కోర్టులో హాజరు పరిచమని తెలిపారు.

# ధూపహాడ్ గ్రామంలో డెంగ్యూ కేసు నమోదు

## ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో ఫీవర్ సర్వే

పెన్‌పహాడ్,29మార్చి,ప్రభాతవార్త:

మండల పరిధిలోని ధూపహాడ్ గ్రామంలో డెంగ్యూ కేసు నమోదు అయినట్లు ఆరోగ్య కేంద్రం డాక్టర్ స్రవంతి తెలిపారు. శుక్రవారం ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో గ్రామంలో ఇంటింటి ఫీవర్ సర్వే నిర్వహించినట్లు ఈ డెంగ్యూ కేసును సూర్యాపేట జిజిహెచ్ ఆసుపత్రి వైద్యులు పరీక్షలు నిర్వహించి నిర్ధారణ చేసినట్లు తెలిపారు.గ్రామంలో బ్లీచింగ్ పౌడర్ చల్లించి,వీధుల్లో స్ప్రే చేశారు. గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించినట్లు తెలిపారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ అనంతలక్ష్మి,సిహెచ్ఓ సైదులు,హెచ్ఈవోలు చంద్రశేఖర్‌రాజు, శ్రీనివాసులు,



ఎంఎల్‌హెచ్ పి.రవీందర్,పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్,ఏఎన్ఎంలు సుజాత, నషీమా, ఆశాలు శారద,లక్ష్మి,సుజాత, ఇందిరా,సిబ్బంది కోటయ్య,తదితరులు పాల్గొన్నారు.

# వరకట్న వేధింపులతో వివాహిత ఆత్మహత్య

పెన్‌పహాడ్,29మార్చి,ప్రభాతవార్త:

అదనపు వరకట్న వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది.ఎస్ఐ పెరిక రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పిండిపోలు ఆయోధ్య కుమార్తె చందనను(23) మిర్యాలగూడ వాస్తవ్యులు ఆనందం వేణుతో 2021 సంవత్సరంలో వివాహం జరిపించారు. వేణు ఖమ్మం జిల్లాలోని రైల్వేలో ఉద్యోగం చేస్తున్నాడు.వీరికి



18 నెలల బాబు ఉన్నాడు.కాగా గత కొంత కాలంగా అదనపు వరకట్నం తేవాలని భర్త వేణు,అత్త విజయలక్ష్మి ఇబ్బందులు పెట్టడంతో ఇటీవల పుట్టింటికి వచ్చిన చందనను భర్త వేణు అక్కడికి కూడా వచ్చి వేదించడంతో తట్టుకోలేక రాత్రి వేళ అందరూ నిద్రించిన సమయంలో ఇంట్లో పై కప్పురాడ్‌కు చీరతో ఉరి వేసుకుని మృతి చెందింది. తెల్లవారుజామున 6:30కి తండ్రి వచ్చి చూసేసరికి అప్పటికే మృతి చెంది ఉండటంతో తండ్రి రోదనకు గురయ్యాడు.మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.సంఘటనా స్థలాన్ని డిఎస్పీ రవి, సిఐ సురేందర్‌రెడ్డి,తహసీల్దార్ మహేందర్‌రెడ్డిలు సందర్శించి పరిశీలించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

## -రైతు సంఘం మండల కార్యదర్శి దడిపల్లి ప్రభాకర్

మోత్కూర్ ప్రభాతవార్త:

ప్రభుత్వం సకాలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించక పోవడంతో, దళారులకు ధాన్యాన్ని అమ్మి రైతులు నష్టపోతున్నారని, ధాన్యం కొనుగోళ్ళు వెంటనే ప్రారంభించాలని రైతు సంఘం మండల కార్యదర్శి దడిపల్లి ప్రభాకర్ ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన మోత్కూరులో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ.. అరు కాలం కష్టపడి, పెట్టుబడి పెట్టి, భూగరర్భ జలాలు అడుగంటి, నీటి ఎద్దడితో పంటలు ఎండిపోయాయని, దానికి తోడు వరి కోతలు ప్రారంభమైన,



ప్రభుత్వం సకాలంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో, దళారులు రంగంలోకి దిగి, ప్రభుత్వ మద్దతు ధరకంటే, క్వింటాలుకు తరుగు కమిషన్ పేరుతో దాదాపు రూ.400 తగ్గించి రైతుల వద్ద కొనుగోళ్ళు చేస్తున్నారని అన్నారు. ఇప్పటికే పంటలు ఎండిపోయి, నష్టపోయి రైతులు, అకాల వర్షాలు నష్టం కలిగిస్తాయని భయంతో దళారులకు అమ్ముతున్నారని, ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, గన్నిబ్యాగుల, లారీల కొరత లేకుండా, మిల్లు యాజమానుల నుండి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవడంతో పాటు ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# తోపుచర్ల హరిజనవాడలో శ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట

## -500 మందికి అన్నదానం చేసిన గడ్డం బ్రదర్స్

మాడ్గులపల్లి ప్రభాతవార్త:

మండలంలోని తోపుచర్ల హరిజనవాడలో శ్రీరేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తోపుచర్ల మాజీ సర్పంచ్ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి తనయులు మాడ్గులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి, ప్రవస భారతీయుడు గడ్డం పురుషోత్తం రెడ్డి బ్రదర్స్ ఆర్థిక సహకారంతో 500 మందికి అన్నదాన కార్యక్రమం నిరర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ధనలన్నింటిలోనూ అన్నదానం మహా గొప్పదానమని, శ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట సందర్భంగా ఎంతో మందికి అన్నం పెట్టే గొప్ప భాగ్యం కల్పించిన ఎల్లమ్మ తల్లి చల్లని దీవెనలు మా గ్రామ ప్రజలపై ఎల్లప్పుడు ఉండాలని ఆకాంక్షించారు. భక్తి శ్రద్ధలతో శ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహప్రతిష్ట మహోత్సవాన్ని ప్రశాంతంగా నిర్వహించిన నిర్వహకులకు సహకరించిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దామిడి గోపాలకృష్ణరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు గౌని నిరంజన్, నాయకులు కట్టా శ్రీనివాస్ రెడ్డి, పాల్వాయి మహేష్, పాల్వాయి శ్రీను, వల్లపుదాసు శ్రీను, వల్లపు దాసు చంటి, వల్లపు





దాసు అశోక్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రబలగాల ఫ్లాగ్‌మార్చ్

పెన్‌పహాడ్,29మార్చి,ప్రభాతవార్త:



మండల పరిధిలోని లింగాల గ్రామంలో ఓటు హక్కుపై అవగాహన కల్పిసూనత కేంద్ర బలగాలు పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ సురేందర్‌రెడ్డి ,ఎస్ఐ పెరిక రవీందర్‌లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని,సైబర్ నేరాలకు పాల్పడకుండా ఉండాలని,యువత ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలవాలని,మత్తు పానియాలకు లోనుకాకుండా ఉండాలని సూచించారు. అనంతరం కేంద్ర బలగాలు పోలీసులతో కవాతు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కేంద్రబలగాలసిబ్బంది,పోలీస్ సిబ్బంది ,గ్రామ ప్రజలు దాచేపల్లి సుదాకర్, పాల్వాయి ప్రభాకర్, మామిడి చంద్రం గౌడ్,రణపంగ దుర్గయ్య,సత్యం, వెంకన్న, సతీష్,తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి అడ్డాగా జనగామ..!

**మొదటి పేజీ తరువాయి :**

యువత తమ జీవితాలను ఆగం చేసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం మత్త పదార్థాలైన గుట్కా, జర్దా, పొగాకు ఉత్పత్తులపై నిషేధం విధించింది. వీటిని విక్రయిస్తున్న వారిపట్ల కఠినంగా వ్యవహరించాలని ఆదేశాలు జారీచేసింది. దీంతో సంబంధిత అధికార యంత్రాంగం పొగాకు ఉత్పత్తులపై కొరడా ఝులిపిస్తోంది. ఎక్కడ పొగాకు ఉత్పత్తులు కనిపించినా దాడులు నిర్వహించి కేసులు నమోదు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కొంతమంది అక్రమార్కులు గంజాయి అమ్మకాలను ప్రోత్సహిస్తున్నట్టు సమాచారం. పొరుగు జిల్లాల నుంచి గంజాయి తరలించి ప్రైవేట్ వాహనాలుగా వినియోగిస్తు పోలీసుల కళ్లుగప్పి గుట్టుగా వ్యాపారం చేసునతన్నట్లు, అమాయక యువకులను గంజాయి మత్తులోకి దించుతున్నారని జోరుగా ప్రచారం జరుగుతోంది.

**-సూర్యాపేట, వరంగల్ మీదుగా దిగుమతి..:**

కూర్చున్నవద్దే డబ్బు సంపాదించాలనే దురుద్దేశంతో అక్రమార్కులు గంజాయి రవాణా విక్రయాలకు తెరలేపినట్లు తెలుస్తోంది. జనగామ పక్కజిల్లా సూర్యాపేట నుంచి వరంగల్ మీదుగా జనగామకు గంజాయి దిగుమతి చేసుకుంటున్న వ్యాపారులు పెద్దమొత్తం గంజాయిని చిన్నచిన్న ప్యాకెట్లుగా తయారుచేసి వాటిని రద్దీగల ప్రాంతాల్లో యువకులకు అమ్మకాలు సాగిస్తున్నట్లు వినికిడి, జిల్లాకేంద్రంలోని రైల్వేస్టేషన్, గుండ్లగడ్డ, పోస్టాఫీస్, లేబర్అడ్డా, బస్టాండ్ ప్రాంతాలను అడ్డాగా చేసుకుని ఈ దందా నడిపిస్తున్నట్లు తెలుస్తోంది. గతంలో పోలీసులు గంజాయిపై నిఘాపెట్టి తనిఖీలు చేశారు. అప్పుడు జనగామ బాణాపురంతోపాటు లింగాలఘణపురం మండలంలో పెద్దమొత్తంలో గంజాయి ముఠాను పోలీసులు పట్టుకున్న గంజాయి మత్తు జనగామను వీడటంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇందులో మత్తు పదార్థాలకు అలవాటుపడిన వ్యక్తులు, ప్రధానంగా యువతను టార్గెట్ చేసినా నిందితులు జోరుగా విక్రయాలు సాగిస్తున్నట్లు తెలుస్తోంది. రైల్వేస్టేషన్, అండర్‌రైల్వేబ్రిడ్జి పరిసర ప్రాంతాల్లో సేదతీరే చిరు



వ్యాపారులు, భిక్షాటన చేసే వ్యక్తుల వద్ద గంజాయి ఆనవాళ్లు ఉన్నట్లు ప్రచారం ఉంది. వీరిలో కొంతమంది విక్రయాలు కూడా సాగిస్తున్నట్లు సమాచారం. ఇతర ప్రాంతాల నుంచి గంజాయి దిగుమతి చేసుకుంటున్న నిందితులు చిన్నచిన్న ప్యాకెట్లలో నింపి రూ.400 నుంచి రూ.500వరకు ప్యాకెట్ ధరలు నిర్ణయించి విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది.

**- పోలీస్ నిఘా..:**

రాష్ట్రంలో సంచలనం రేపిన డ్రగ్స్ వ్యవహారం నేపథ్యంలో పోలీసులు మత్తుపదార్థాలపై నిఘాపెట్టారు. ప్రధానంగా రైల్వేస్టేషన్లు, ఇంజనీరింగ్ కళాశాలలు, నగర శివారు ప్రాంతాల్లోని నిర్మానుష్య ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. ఈ నేపథ్యంలో ఇటీవలె జనగామ జిల్లాలో ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ బృందాలు జనగామలోనే నిఘా పెట్టి పెద్దమొత్తంలో గంజాయి రవాణా దారులను పట్టుకున్నారు. జనగామ బచ్చన్నపేట, లింగాలఘణపురం ప్రాంతాల్లో గంజాయి పట్టుకుని కేసులు నమోదు చేసినా ఎటువంటి ఫలితాలులేకుండా పోతున్నాయని పోలీసులపై విమర్శలకు తావిస్తుంది.

## వరంగల్ తూర్పులో
# కొలువుదీరిన ప్రజాదర్బార్
### ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజాప్రభుత్వ లక్ష్యం
### మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు

*పోచమ్మ మైదాన్, మార్చి 29, ప్రభాతవార్త*



వరంగల్ తూర్పు నియోజకవర్గం ఓసిటిలోని ఇటీవల నూతనంగా ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి వివిధ సమస్యలపై ప్రజలు వచ్చారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యలు వింటూ వారి ఫిర్యాదులను ఆయా శాఖలకు చెందిన అధికారులకు అందించారు. సమస్యలను త్వరిత గతిన పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నమ్ముకున్న ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని, ఇది ప్రజా ప్రభుత్వమని ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరిస్తూ ప్రజలకు సేవ చేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

## కాంగ్రెస్ నేతలను కలిసిన కడియం శ్రీహరి

*ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:*

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షితో పాటు ఏఐసీసీ నాయకులను స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి,ఆయన కూతురు కడియం కావ్య కలిశారు.శనివారం కాంగ్రెస్‌లోకి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి.ఆయన కూతురు కడియం కావ్య చేరనున్నట్లు తెలిపారు.శనివారం సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర పార్టీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ సమక్షంలో హస్తం తీర్థం పుచ్చుకోనున్నట్లు మాజీ డిప్యూటీ సీఎం కడియం తెలిపారు.

# రిజర్వాయర్ పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే

*పాలకుర్తి, మార్చి29 ప్రభాతవార్త :*

పాలకుర్తి మండలం చెన్నూరు, పాలకుర్తి రిజర్వాయర్లు నిర్లక్ష్యానికి గత ప్రభుత్వమే కారణమని, కమిషన్లకోసం కాంట్రాక్టర్ల మార్పిడి, పదేళ్లుగా



భూసేకరణ జరగలేదని ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా రిజర్వాయర్ల పరిస్థితి ఉందని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అన్నారు. ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి రిజర్వాయర్ల పనులను ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి శుక్రవారం సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం తప్పిదం వల్లనే రైతులకు శాపమైందని, 2009-10ఆర్థిక సంవత్సరంలో రిజర్వాయర్ల నిర్మాణానికి 370కోట్లు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిందని, కమిషన్ల కోసం 490కోట్లకు పెంచింది రిజర్వాయర్ల నుంచి సాగునీరు అం దించేందుకు కాలువల కోసం భూసేకరణ నేటికీ జరగలేదని, పాలకుర్తి రిజర్వాయర్‌కు 50కిలోమీటర్ల కాలువల కోసం భూసేకరణ జరగాలని అన్నారు. చెన్నూరు రిజర్వాయం కోసం 151కి.మీ. భూసేకరణ జరగాలని కాంట్రాక్టర్లకు సకాలంలో బిల్లులు చెల్లిస్తే రిజర్వాయర్ పనులు పూర్తయ్యేవని, కమిషన్ల కోసం తప్ప బిల్లుల చెల్లింపులో మాజీ మంత్రి ఎర్రబెల్లి దృష్టిపెట్టలేదని అన్నారు.




పాలకుర్తి, చెన్నూరు రిజర్వాయర్ పనులను పూర్తిచేసే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వాని దేనని, రాబోయే రెండు సంవత్సరాల్లో రిజర్వాయర్ పనులను పూర్తిచేసి రైతులకు సాగునీరు అందిస్తామన్నారు. రిజర్వాయర్ పనులను కాలువ నిర్మాణ పనులను సకాలంలో పూర్తిచేసి రైతులకు సాగునీరు అందిం చాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదే శించారు. తప్పిదాలను సరి దిద్దు కోవాలని అధికారులకు, కాంట్రా క్టర్లకు హితవు పలికారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్య నారాయణ, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బైరుభార్గవ్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా బాబు మోహన్.!?

*ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:*

బీఆర్ఎస్ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా బాబు మోహన్.!?గతంలోనే వరంగల్ పార్లమెంట్ స్థానంపై బీజేపీ తరపున బాబు మోహన్ పోటీ చేయాలని ప్రయ త్నించారు.ఆ తర్వాత బీజేపీకి రాజీనామా చేశారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ అధినేతలకు టచ్‌లోకి వెళ్లిన బాబు మోహన్,చివరికి ప్రజా శాంతి పార్టీ తరపున పోటీ చేయాలని నిర్ణయం తీసు కున్నారు.రాత్రి జరిగిన కీలక పరిణామాలతో బాబు మోహన్‌కు కేసీఆర్ ఫోన్ చేసినట్లు సమాచారం.రెండు రోజుల్లో బాబు మోహన్‌కు టికెట్ కన్ఫామ్ చేస్తారని ప్రచారం.



# ఓరుగల్లులో కారు ఖాళీ

**మొదటి పేజీ తరువాయి :**

చేసిన మాజీ డిప్యూటి సీఎం స్టేషన్‌ఘన్‌పూర్ మాజి ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య కడియం శ్రీహరి కడియం కావ్య కాంగ్రెస్ వైపు చూస్తుండటంతో మళ్లీ సొంత గూటికి గులాభిలో చేరడానికి తాటికొండ రాజయ్య సిద్ధమవుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. బిఆర్ఎస్ అదిష్టానం బాబుమోహన్ పేరును, మాజీ ఎమ్మెల్యే బల్క సుమన్, తాటికొండ రాజయ్య పేర్లను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. అధికార కాంగ్రెస్ పార్టీ నుండి వరంగల్ అభ్యర్థిత్వాన్ని ఆశిస్తుస్తున్న ఆశావాహులు డజన్ మందికి పైగా ఉండటం ఎవరిని ప్రకటించాలనే ఆలోచనలో కాంగ్రెస్ అదిష్టానం మల్ల గుల్లాలు పడుతుంది.





ఈ నెల 27నే మూడో జాబితాలో మొత్తం సీట్లు ప్రకటిస్తామనే చెప్పిన అదిష్టానం హస్తినలో తీవ్ర కసరత్తు చేస్తూ మళ్లీ ఈ నెల 31కి వాయిదా వేయడంతో ఆశావాహుల్లో ఉత్కంఠత నెలకొంది. ఇప్పటికే కమలం పార్టీ నుండి వరంగల్ ఎంపి అభ్యర్థిగా వర్దన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌ను బరిలోకి దింపిన విషయం తెలిసిందే. ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలో

రాజకీయాలు రోజుకో మలుపు తిరుగు తుండటం అన్ని పార్టీల శ్రేణులలో ఉత్కంఠత రేపు తున్నది. నేడో రేపో బిఆర్ఎస్ పార్టీ అధికార కాంగ్రెస్ పార్టీ వరంగల్ ఎంపి భరిలో ఎవరు నిలుస్తారో వేచి చూడాల్సిందే.



